
సూర్య www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శుక్రవారం 24-10-2025 పేజీలు: 20



# నకిలీ నోట్లు తయారు చేసే ముఠా అరెస్ట్..




2 లో

- గుట్టుచప్పుడుగా కొనసాగిస్తున్న వ్యవహారం
- పక్కా సమాచారంతో టాస్కోఫోర్స్ పోలీసుల దాడులు
- నిందితుల అరెస్టు లా అండ్ ఆర్డర్ డిసిపి..2 డి.మేరీ ప్రశాంతి

## రైస్ పుల్లింగ్ పేరుతో..

2వ పేజీలో

# కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు?

సీపీ కి ఫిర్యాదు తో వెలుగు చూసిన బాగోతం..!




- హైద్రాబాద్ వాసుల్ని నిండా ముంచిన నలుగురు మాయగాళ్ళు..!
- రికవరీ లో చేతులేత్తిసిన ఆరిలోవ పోలీసులు..?
- రైస్ పుల్లింగ్ నాణెం పేరుతో ఘరానా మోసం..!
- ఒక్కరి దగ్గర భారీగా దోచేసిన ముఠా సభ్యులు..?
- నిందితుల పై ఎఫ్ఐఆర్ నమోదు..!
- మరో స్కాం వెలుగులోకి
- వివరాలు బయట కు రాకుండా అరిలోవ పోలీసులు గోప్యం..!!
















సూర్య


శుక్రవారం 24 అక్టోబర్ 2025

# రైస్ పుల్లింగ్ పేరుతో కోట్లు కొట్టేసిన కేటుగాళ్ల..?

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని, వారిని తమ మాయమాటలతో నమ్మించి, పెద్ద మొత్తంలో వారి నుంచి నగదును కాజేస్తున్న మాయగాళ్లు ఎక్కువైపోయారు. రైస్ పుల్లింగ్ పేరుతో ఒక ముఠా బాగా డబ్బున్న వ్యక్తులు ఉన్న టార్గెట్ చేస్తూ వారిని తమ వలలో పడేసి, వారిని నిండా ముంచేస్తున్నారు. తాము మోసపోయామని నిజం తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. తాజాగా ఐదుగురితో కూడిన ఒక ముఠా రైస్ పుల్లింగ్ పేరుతో ప్రజలను మోసం చేస్తూ వస్తుంది. నమ్మిన వారి నుంచి కోట్ల రూపాయల మేర నగదును దోచేస్తుంది. బాధితులు నిజం తెలుసుకునే లోపు ఈ ముఠా చడీ చప్పుడు లేకుండా ఆ ప్రాంతం నుంచి తప్పించుకుంటుంది. తాజాగా ఈ ముఠా హైదరాబాదులో ఉన్న ఒక డాక్టర్ దగ్గర కోటి 70 లక్షలు తీసుకుని మోసం చేసినట్లు సమాచారం!!మా దగ్గర ఉన్న లోహం అస్టియా కంట్రీలో లక్షల కోట్లు వస్తుంది పెట్టుబడి పెట్టమని మోసం చేసి శఠగోపం పెట్టేశారు. పలు కంపెనీ పేర్లు చెప్పుకొని బాధితులను దోచుకున్న ఈ దొంగల ముఠా తప్పించుకు తిరుగుతుంది. రమా బ్రతుకులు భయ భ్రాంతులకు గురి చేస్తున్న రైస్ పులింగ్ కేటుగాడు మనుషులు నమ్మించి మోసం చేసి







డబ్బులు దోచుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై నిందితుల పై విశాఖ సిపికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.నెల రోజులుగా తమ డబ్బులు కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5 గురు ముఠా సభ్యుల్లో కీలకంగా వ్యవహరించిన కీలక నిందితుడు ను పట్టుకుంటే అన్ని విషయాలు బయట పడతాయని అంటున్నారు. కీలక నిందితుడు కు సహకరించిన మరో కొంతమంది ని వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను బాధితులు కోరుతున్నారు. బాధ్యతలు ఫిర్యాదు మేరకు దీంతో 5 గురు ముఠా సభ్యులపై ఆరిలోవ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు భోగట్టా. ఆరిలోవ పోలీసులు కూడా తమ కేసును సీరియస్ గా పట్టించుకోకుండా నిందితులకు వత్తాసు పలుకుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక డాక్టర్ ను మాత్రమే కాదని ఈ ముఠా చాలామందిని మోసం చేసి అందరి నుంచి భారీగా నగదు దోచుకున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ముఠా టార్గెట్ డాక్టర్స్, బిజినెస్ మెన్ లు ,కాంట్రాక్టర్ లు మాత్రమేనని అంటున్నారు.విశాఖ లో మరో రైస్ పులింగ్ స్కాం వెలుగు చూసింది. అయితే ఈ కేసులో బాధితుల కు ఎంత వరకు న్యాయం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.. సీపీ ఈ కేసు పై క్షుణ్ణంగా పరిశీలించి ఈ ముఠా ను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు



**విశాఖ సిటీ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** బడి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం పి ఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంపై జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. మధ్యాహ్న బడి భోజనం పథకం అమలుపై లోటుపాట్లు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో క్వాలిటీ మరియు క్వాంటిటీ లలో అధికారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదన్నారు. ఎంపీడీవోలు, హెడ్మాస్టర్లు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. బీసీ, ఎస్సీ హాస్టల్లో మెనూ ప్రకారము విద్యార్థులకు భోజనం అందిస్తున్నది లేనిది తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వైద్యాధికారులు స్కూల్స్ ని తనిఖీ చేసి విద్యార్థులకు అవసరమైన ఐరన్ టాబ్లెట్స్ తో పాటు అవసరమైన వారికి ఇతర మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు స్థానిక పి హెచ్ సి వైద్యాధికారుల సమన్వయంతో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని సివిల్ సప్లై అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన వెజిటబుల్స్ సేకరించాలని, మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని తయారు చేసి పిల్లలకు అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే కోడిగుడ్లను మొదటి వారంలో నీలం రంగు స్టాంపును, రెండవ వారంలో పింకు రంగు స్టాంపును మూడవ వారంలో పచ్చ రంగు స్టాంపును నాలుగో వారంలో బ్రౌన్ కలర్ స్టాంపును వినియోగించాలన్నారు. సమావేశంలో విద్యా శాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.జగదీశ్వరరావు, డి ఎస్ ఓ. భాస్కర రావు, పి డి., డి ఆర్ డి ఎ లక్ష్మీపతి, ఎఫ్ సి ఐ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్లు తయారు చేసే ముఠా అరెస్ట్..



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో రెండో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడుగా దొంగ నోట్లను తయారు చేస్తున్న ముఠాను విశాఖ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని లా అండ్ ఆర్డర్ డిసిపి..2 డి.మేరీ ప్రశాంతి తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిందితులు గతంలో కూడా ఇతర రాష్ట్రంలో ఇదే వ్యవహారంలో అక్కడ అరెస్టు కావడం జరిగిందన్నారు. సుమారు 10 లక్షల నకిలీ నోట్లను తయారుచేసి చాలామంది చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విశాఖ పోలీసులు వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఎంవిపి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎంవిపి కాలనీ సెక్టర్ 11 లో ప్లాట్ నెంబర్ 117, డోర్ నెంబర్ 2- 51- 14 వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు అలాగే ఎంవిపి కాలనీ పోలీసులు కలిసి సంయుక్తంగా దాడులు చేసి నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. ఎంవిపి ఇన్స్పెక్టర్ కె ఎన్ ఎస్ వి ప్రసాద్, ఎస్సై ఎస్ కే ఖాదర్ బాషా వారి సిబ్బంది అలాగే టాస్క్ ఫోర్స్ సిఐ ఆదేశాలతో ఎస్సై భరత్,హరీష్, తన సిబ్బందితో ఈ దాడులలో పాల్గొన్నట్లు తెలిపారు.పోలీసుల ఆకస్మిక తనిఖీలతో నిందితులు షాక్ కు గురయ్యారన్నారు. శ్రీరామ్ అలియాస్ గుప్త అలాగే పాల వరప్రసాద్, ఆనంద్ అనే ముగ్గురు ఈ దొంగ నోట్ల వ్యవహారంలో కీలక వ్యక్తులుగా ఉన్నారని చెప్పారు.2020లో ప్రధాన ముద్దాయి శ్రీరామ్ అలియాస్ గుప్తా దొంగ నోట్ల తయారీ వ్యవహారంలో ఉజ్జయిని ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేసే జైలుకు పంపించడం జరిగిందన్నారు.నేడు విశాఖలో కూడా మరొక ఇద్దరిని కలుపుకొని మళ్లీ దొంగ నోట్ల తయారీకి ప్రణాళిక చేసాదని తెలిపారు.మధ్యప్రదేశ్, బర్వాని జిల్లా, సంధ్వ తాలూకా,బల్వాడి మండలం, కెర్మల గ్రామానికి చెందిన శ్రీరామ్ అలియాస్ గుప్తా (60) దొంగ నోట్ల తయారీ వ్యవహారంలో కీలక నిందితుడని తెలిపారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఈ దాడులు చేసినట్లు తెలిపారు.లాప్టాప్, ప్రింటర్ సహాయంతో 500 అలాగే 200 కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారని చెప్పారు. పాల వరప్రసాద్ అనే వ్యక్తితో దొంగ నోట్లు ముద్రించుటకు గాను, నోట్లకి కావాల్సిన పేపర్లను ముంబై నుండి తెప్పించుకుని, ప్రింటర్, లాప్టాప్ లో ఏర్పాటు చేసుకుని వాటిని శ్రీరాము



వరప్రసాద్ ఆనంద్ అనే ముగ్గురు కలిసి దొంగ నోట్ల తయారుచేసి ఒరిజినల్ నోట్లు గా చలమనే చేయడానికి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. కొన్ని రోజుల క్రితం సుమారు పది లక్షల దొంగ నోట్లను తయారు చేసి చాలామంది చేయడానికి ఆనంద్ విఫలయత్నం చేసినట్లు తెలిపారు.నేడు మళ్ళీ దొంగ నోట్లు తయారు చేస్తుండగా పోలీసులు కందిన సమాచారంతో ఆకస్మిక తనిఖీలు చేసి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. దొంగ నోట్ల తయారీకి ఉపయోగించే వస్తు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎసిపి అన్నెపు నరసింహామూర్తి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎముకలు ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం

**- ఆస్టియోపోరోసిస్ పై అవగాహన**



**విశాఖపట్నం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రతి అవయవం పై అవగాహన కలిగి వున్నట్టే ఎముకల ఆరోగ్యం పై పూర్తి అవగాహన కలిగి వుండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీస్ నర్స్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం వి వి మురళి మోహన్ అన్నారు. పెద వాల్తేర్ లోని ఆరోగ్య కేంద్రం లో ఆస్టియోపోరోసిస్ పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎముకల ఆరోగ్యం, ఆస్టియోపోరోసిస్ నివారణ, రోగ నిర్ధారణ, చికిత్సపై అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఎముకలు పెళు సుగా, బలహీనంగా మరియు రంధ్రాలుగా మారడం వల్ల అవి పగుళ్లకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వెన్నెముకలో కుదింపు పగులు కారణంగా ఎత్తు కోల్పోవడం, వంగి లేదా వంగి ఉన్న వీపు (క్రైఫోసిస్), వివరించలేని వెన్నునొప్పి మరియు చిగుళ్ళు తగ్గడం ముందస్తు హెచ్చరిక సంకేతాలుగా వుంటాయని పేర్కొన్నారు. ప్రధానంగా 50 ఏళ్లు పైబడిన వారు, మహిళలు, వంశపారం, ధూమపానం, కాల్షియం మరియు విటమిన్ డి తగినంతగా తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య ఎక్కువగా ఉంటుందని ఆయన వివరించారు. ఇలాంటి సమస్య లు నుంచి బయట పడాలంటే ప్రజలు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవాలని, ధూమపానం మానేయాలన్నారు.ఈ సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మరియు అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

### డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన

## తహశీల్దార్‌ను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



పద్మనాభం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావుకు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ మరియు మండల రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది కాకర ఆనందరావు కు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మండల రెవెన్యూ అధికారులతో సిబ్బందితో ఎంతో సమన్వయంగా నడుచుకుంటూ తనదైన శైలిలో ముద్రవేశారని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మండలంలో మొట్టమొదటి పారిశ్రామిక పార్కు ఏర్పాటులో తనదైన ముద్రవేశారని అన్నారు. పేదవారి దగ్గర నుండి ప్రజా ప్రతినిధుల వరకు అందరికీ అందుబాటులో ఉంటూ తన ప్రత్యేకతను చాటుకున్నారని, పౌర హక్కులు లాంటి ప్రత్యేక కార్యక్ర మాలను క్రమం తప్పకుండా నిర్వహించారని అన్నారు. ముఖ్యంగా రి సర్వే, ల్యాండ్ పూలింగ్ వంటి ముఖ్యమైన రెవెన్యూ ప్రత్యేక కార్యక్రమాలలో సమన్వయంతో కొనసాగించారని అన్నారు. తన తోటి సిబ్బందితో స్నేహభావంతో మెలిగారిని వారి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ,మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ గూగుల్ డేటా సెంటర్‌పై వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కామెంట్స్

**- డేటా సెంటర్ క్రెడిట్ దోపిడీ చేస్తున్న వైఎస్సార్సీపీ**

**- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



డేటా సెంటర్ సంబందించిన ప్రాజెక్ట్ బేస్, ఒప్పందాలు చంద్రబాబు కాలంలోనే పూర్తయిందని చైర్మన్ ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.గురువారం తన ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడారు. 2018లోనే గూగుల్ ప్రతినిధులతో నాటి రాష్ట్ర ప్రభుత్వం చర్చలు ముగిశాయిని గుర్తు చేశారు.వైసీపీ పాలనలో ఐదేళ్లలో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే గూగుల్ మళ్లీ తెరపైకి వచ్చిందన్న విషయం జగన్ గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. విశాఖ అభివృద్ధి చంద్రబాబు విజన్... లోకేష్ మిషన్ వైజాగ్ అభివృద్ధి కి దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు జగన్‌కి పెట్టుబడులపై మాట్లాడే హక్కే లేదని గూగుల్ ప్రాజెక్ట్ మా ప్రభుత్వం ప్లానింగ్ ఫలితమన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసం తిరిగి వస్తోంది ఇది కూటమి ప్రభుత్వ కృషి ఫలితమని స్పష్టం చేశారు.జగన్ హయాంలో ఐటీ రంగంకూలిపోయింది. వైసీపీ హయాంలో పెట్టుబడులు పారిపో యాయి.కూటమి పాలనలో విశాఖకు ఐటీ రంగానికి ఉత్సాహం వచ్చింది. జగన్ అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడు అని ఏద్దేవా చేశారు.విశాఖను గ్లోబల్ డేటా హబ్‌గా తీర్చిదిద్దాలన్నది కూటమి విజన్.జగన్ మాటలను ప్రజలు విశ్వసించరు. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు.

## ప్రముఖ రాజకీయవేత్త సిరిగుడి రాములు మృతి



పద్మనాభం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయవేత్త సిరిగుడి రాములు గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈయన ప్రముఖ వ్యాపారవేత్తగా, భీమిలి సమితి వైస్ ప్రెసిడెంట్గా, రెడ్డిపల్లి సర్పంచ్ గా ప్రముఖ పదవులను అధిరోహించారు రాజకీయంగా వ్యాపార పరంగా మంచి స్థానాన్ని సంపాదించారు. ప్రస్తుతం తన కుమారుడు సిరిగుడి ఆదిబాబు సర్పంచ్ గా కొనసాగుతున్నారు. శిరిగిడి రాములు మృతి పట్ల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు బంధువులు గ్రామస్తులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబీకులు తెలియజేశారు.

## పోస్టర్ ఆవిష్కరణ




విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: కోడియం స్పార్క్ నేషన్ హ్యాకథాన్ కార్యక్రమ పోస్టర్ ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. యువతలో ఆవిష్కరణలు ప్రోత్సహించే విధంగా 48 గంటలు నిర్వహించే విధంగా కోడియం స్పార్క్ నేషన్ హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా 48 గంటల జాతీయ స్థాయి ఇన్నోవేషన్ మరాథాన్ ను అక్టోబర్ 25, 26 తేదీలలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కోడియం సంస్థ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆర్టిఐహెచ్ విశాఖపట్నం, ఆ-హబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. యువ ఆవిష్కర్తలు టెక్నాలజీ ఇష్టపడుతూ, స్మార్ట్ సస్టైనబుల్ పరిష్కారాలు రూపొందించే దిశగా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. రెండు రోజుల హ్యాకథాన్లో భాగంగా కోడింగ్, ఇన్నోవేషన్ చాలెంజ్, టెడ్ డిస్ ప్లే, నూతన టెక్నాలజీలను ప్రదర్శించడం, ప్రోటోటైప్ల ప్రదర్శన, వర్క్షాప్లు, మిని చాలెంజెస్ వంటి కార్యక్రమాలు ఉంటాయి. పరిశ్రమలు, స్టార్టప్లు, ఇన్నోవేటర్స్ తో యువత కు అనుసంధానం కావడానికి వేదికగా కార్యక్రమం నిలుస్తుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డీన్ ఆచార్య వి.వల్లికుమారి, ఆచార్య కె. వెంకట్రావు, ఆచార్య ఎన్. విజయమోహన్, ఆచార్య ఏ. మేరీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.







## పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి : జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజ్జి



**రామభద్రపురం, అక్టోబరు 23 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఈ ఏడాది పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మజ్జి రాంబాబు కోరారు. మిర్తివలస గ్రామంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు దళారీలను నమ్మి మోసపోతున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించినట్లైతే పత్తి రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రామభద్రపురం మండలంలో సుమారు 3 వేల ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

## మంచినీటి కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా

### గాఢనిద్రలో వాటర్ వర్క్స్ అధికారులు

### ఎమినిటీస్ సెక్రటరీల నిర్వాకంపై విమర్శలు





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 23: మేజర్ న్యూస్ :** నగరంలో కంటోన్మెంట్ వాటర్ ట్యాంక్ పరిధిలో తరచూ పైపులైన్లు లీకుల వల్ల మంచినీటి కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా జరుగుతోంది. మంచినీటి పైపులైన్ల లీకులను అరికట్టాలని, సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలను సరి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఎమినిటీస్ సెక్రటరీలను ఆదేశిస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదు. పైపులైన్ల లీకులపై సంబంధిత సచివాయాలకు ఫిర్యాదులు అందుతున్నా ఖాతరు చేయడం లేదు. పైపులైన్లు లీకుల వల్ల అలకానందకాలనీ, సిబి కాలనీ, కుసుమగజతినగర్,బొబ్బాదిపేట, గోకపేట తదితర ప్రాంతాల్లో నాచుకంపు కలిగిన నీరు సరఫరా జరుగుతోందని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మంచినీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన వార్డు సచివాలయాల ఎమినిటీస్ సెక్రటరీలు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు. నగర పాలక సంస్థ వాటర్ వర్క్స్ విభాగం గాఢనిద్రలో ఉందని, ఈ విభాగం అధికారులు కూడా పట్టించుకోవడం లేదని , డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పైపులైన్లు లీకులను అరికట్టి, మంచినీటి సరఫరాను మెరుగుపర్చాలని వారు కోరుతున్నారు.

## రామతీర్థం దేవస్థానానికి హుండీల ద్వారా రూ.28.66 లక్షలు ఆదాయం



**నెల్లిమర్ల, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.28 లక్షలు 66 వేల 257 ఆదాయం లభించిందని ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 28.10.2025 నుంచి 23.10.2025 వరకూ 150 రోజులకు గాని ఈ ఆదాయం లభించిందని చెప్పారు. హుండీలు లెక్కింపు జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీషా పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, కొట్టాం దేవస్థానం కార్యనిర్వాహనాధి కారి జి.శ్రీనివాస్, బొబ్బిలి వేణుగోపాల స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధి కారి సిహెచ్ టివిఆర్ లక్ష్మణరావు, నెల్లిమర్ల పోలీసు శాఖ, రామతీర్థం సచివాలయ సిబ్బంది, గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ సముద్ర జలాల్లో చిక్కుకున్న మత్స్యకారులకు భరోసా

### - బాధిత కుటుంబాలను వేరువేరుగా కలిసిన ఎమ్మెల్యే, ఆర్డీవో





**పూసపాటిరేగ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** బంగ్లాదేశ్ సముద్ర జలాల్లో చిక్కుకున్న భోగాపురం మండలం కొండరాజుపాలెం మత్స్యకారులతో పాటు పూసపాటిరేగ మండలం తిప్పలవలస గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబాలకు ఆర్డిఓ దాట్ల కీర్తి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వేరువేరుగా బాధిత కుటుంబాలను కలిసి భరోసా కల్పించారు. సముద్రపు వేట చేస్తూ బంగ్లాదేశ్ సముద్ర జలాల అంతర్భాగంలోకి వెళ్లిన మత్స్యకారులు కోస్ట్ గార్డులు పట్టుకొని మంగళవారం అర్ధరాత్రి సమయంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ అప్రమత్తమయింది. జిల్లా అధికారులతో పాటు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేటకు వెళ్లిన మత్స్యకారులు బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ ల చెరలో చిక్కుకున్న విషయాన్ని వివరించడంతో వారిని వెనక్కి రప్పించే చర్యలు చేపట్టారు.

అందులో భాగంగా విశాఖపట్నంలో ఉన్న బాధ్యత కుటుంబాలను ఆర్డిఓ దాట్ల కీర్తి, ఎమ్మెల్యే లోపం నాగ మాధవి వేర్వేరుగా పరామర్శించి బాధ్యత కుటుంబాలను ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ విషయమై కూటమి ప్రభుత్వం విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతుందని, చిక్కుకున్న వేటకారులను 60 రోజుల్లోగా వెనక్కి రప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు వివరించారు. ఆర్డీవో వెంట పూసపాటిరేగ, భోగాపురం తాసిల్దార్‌లు ఎన్వి రమణ, రమణమ్మ కూడా పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**విజయనగరం టౌన్ అక్టోబరు 23 మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలు, విహార యాత్రల కోసం ప్రత్యేక బస్సులు నడపనున్నారు అని ప్రజారవాణా అధికారిని జి.వరలక్ష్మి లక్ష్మివారం తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి నవంబర్ 16 వ తేదీ వరకు పంచారామాలు, శ్రీశైలం, శబరిమలై క్షేత్రాలకు అందుబాటులో ఉంటాయి. యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అయ్యప్ప భక్తుల కొరకు విజయనగరం నుండి 7 రోజులు (విజయవాడ, కాణిపాకం, శ్రీపురం, భవాని, ఫలని, గురువాయూరు, ఎరుమేలి, సన్నిదానం, శ్రీరంగం, కంచి, తిరుపతి, శ్రీకాళహస్తి, రాజమండ్రి, ద్వారపూడి, అన్నవరం, సింహాచలం) మరియు 11 రోజుల యాత్రలను (విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాణిపాకం, శ్రీపురం, భవాని, ఫలని, గురువాయూరు, ఎరుమేలి, సన్నిదానం, త్రివేండ్రం, కన్యాకుమారి, మధుఅర్రై,రామేశ్వరం, శ్రీరంగం, కంచి, తిరుపతి, శ్రీకాళహస్తి, రాజమండ్రి, ద్వారపూడి, అన్నవరం, సింహాచలం) ఏర్పాటుచేయడమైనది. విజయనగరం నుండి ప్రయాణీకుల కోరకు విశాఖ దర్శిని, అరుకు దర్శిని, పుణ్యగిరి, లంబసింగి, అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, టెక్కలి రావివలస మొదలగు క్షేత్రాలకు మరియు భక్తుల కోరిక మేరకు ప్రయాణికులు కోరుకున్న స్థలములకు పిక్నిక్ కొరకు బస్సులు అద్దె ప్రాతిపదికన ఇవ్వబడును. విద్యార్థులకు అందుబాటు ధరలలో వారి యొక్క కోరిక మేరకు బస్సులు ఇవ్వబడును తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9959225620,7382924103 ఈ నంబర్లు సంప్రదించాలని కోరారు.

## జే బ్రాండ్లు మీవి.. నిందలు మావా : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



**భోగాపురం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో గడిచిన ఐదేళ్లపాటు నాణ్యతలేని జేబ్రాండ్ల మద్యం ఇచ్చి ఎందరో అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఘనత మీదని.. ఇప్పుడు లేని పోనీ నిందలు మాపై వేస్తే సహించేది లేదని విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి. అప్పల నాయుడు అన్నారు. గురువారం భోగాపురం మండలం లింగాలవలస గ్రామంలో గల వైన్ షాప్ వద్దకు వెళ్లి అక్రమ మద్యపాన నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు. మద్యం నాణ్యతను యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి దాసరి అప్పల స్వామి, లింగాలవలస సర్పచ్ ప్రతినిధి బుగత రామ్మోహన్, కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, తెలుగు రైతు అధ్యక్షులు రీసు రమణ, యూనిట్ ఇంచార్జి కొండపు ఈశ్వరరావు, ఓదురు నరసింహులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

- ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు
- బంగ్లాదేశ్ ఎంబసీ తో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన
- సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడిన రామ్మోహన్ నాయుడు

: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు




**శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాకు చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో అక్కడి నేవీ అధికారుల చేతిలో బందీలు అయిన ఘటన ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. డిల్లీలో ఉన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బాధితులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చే చర్యలను వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సమస్యపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో చర్చించి పరిస్థితిని వివరించారు. బుధవారం రాత్రి ఇదే విషయంపై విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా జై శంకర్ తెలియజేశారు. అలానే బంగ్లాదేశ్ లో ఉన్న ఇండియా మిషన్, మరియు కోస్ట్ గార్డ్ లతో నిరంతరం ఇదే విషయంపై ఆ సంప్రదింపులు చేస్తున్నట్టు రామ్మోహన్ నాయుడుకు పరిస్థితిని తెలియజేశారు. కాగా విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు.. ఈ నెల 13న విశాఖలోని రెల్లివీధికి చెందిన సత్యనారాయణకు చెందిన బోటును తీసుకొని చేపల వేటకు వెళ్ళారు. బుధవారం తెల్లవారుజామున వేట కొనసాగిస్తుండగా పొరపాటున బంగ్లాదేశ్ సాగర జలాల్లోకి వెళ్లినట్టు గుర్తించారు. దీంతో అక్కడి నౌకాదళ అధికారులు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ సంఘటనపై ఇప్పటికే దుబాయ్ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు సైతం సత్వరమే స్పందించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా నిరంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించడమే కాకుండా వారిని జాగ్రత్తగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# లిక్కర్ మాఫియాతో 3500కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి

- గత ఐదేళ్ల లిక్కర్ పాలసీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన అచ్చెన్నాయుడు
- కూటమి ప్రజాపాలన తట్టుకోలేక ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేస్తున్నాడు
- వైసిపి హయాంలో నాణ్యతలేని మద్యం, ఎక్కువ ధరలతో ప్రజలు ఇబ్బంది పడ్డారు

**కోటబొమ్మాళి, అక్టోబరు 23, మేజర్‌న్యూస్:** వైసిపి పాలించిన ఐదేళ్లు లిక్కర్ మాఫియాను నడిపి రూ.3500కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేశాడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశారని ఎద్దేవా చేశారు. నకిలీ మద్యం విషయంలో ఏనుగుల మేతకు చీమల మేతకు ముడిపెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశంపై కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారని అన్నారు.



అందులో భాగంగా సెప్టెంబర్ 24న ఆఫ్రికాకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధనరావును 23వ తేదీన జోగి రమేష్ ఇంటికి పిలిపించుకున్నారని తెలిపారు. జనార్ధనరావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్కా ప్రణాళికలు రచించారని అన్నారు. జోగి రమేష్ అనుచరుడు సురేష్ మొలకల చెరువు కల్తీ మద్యం తయారి కేంద్రం ఆచూకి ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు? మీ కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారు.గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయారు.. 30లక్షల మంది అనారోగ్యపాలైయ్యారు.. గత ఐదేళ్లు సరఫరా చేసిన జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయి. ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో బయటపడిన వైసీపీ నేతల బండారం. మద్యం కుంభకోణంలో డీకార్ట్ లాజిస్టిక్స్ ఖాతా నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి (ఎండీగా పెద్ది రెడ్డి స్వర్ణలత-మిథున్ రెడ్డి తల్లి) రూ.5కోట్లు జమైనట్లు సిట్ తెల్చింది. ఆఫ్రికా దేశాల్లో కల్తీ వ్యాపారాల అనుభవంతో జగన్ పాలనలో విషపూరిత మద్యంతో రాష్ట్రంలో అవినీతికి పాల్పడ్డారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలోని కామెరూన్ లో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా..? కల్తీ మద్యం జరిగిందని అక్కడ స్వయంగా అక్కడ మంత్రి ఆ కంపెనీని సీజ్ చేసిన మాట వాస్తవం కాదా..? సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి జగన్ రెడ్డి బినామీలు కాదా..? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులతో ఆఫ్రికా లో సునిల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారు. జగన్ పాలనలో 3 లక్షల బెల్ట్ షాపులు నడిచాయి. కూటమిప్రభుత్వం బెల్ట్ షాపులకు చెక్ పెట్టింది. బెల్ట్ షాపులు నడిపిన వారిపై రూ.5 లక్షల జరిమానా విధించి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులు అరెస్టు

- చాకచక్యంగా పట్టుకున్న పట్టుకున్న పోలీసులు
- గ్రానైట్ ఫ్యాక్టరీల కార్మికులే లక్ష్యంగా గంజాయి సరఫరా




**కోటబొమ్మాళి, అక్టోబరు 23, మేజర్‌న్యూస్:** గురువారం గంజాయితో విక్రయిస్తూ పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో నింధుతులను విలేకర్లు ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాంగ్రాడ పంచాయతీ నర్సింగపల్లి-తిలారు రోడ్డులో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో వెళ్ళి వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వివరాల్లోకి వెళితే మండలం నిమ్మాడ జంక్షన్కు చెందిన సినిమింటి త్రినాధ్ భార్యతో గొడవలు పడి బరంపురంలో ఉంటూ చెత్తను వేరుకొని జీవిస్తు గంజాయికి, మద్యానికి బానిసయ్యాడు. దీంతో బరంపురంకు చెందిన సిగరెంట్టు వ్యాపారి బిజయ్ పట్నాయక్ పరిచయం ఏర్పాడి. వీరిద్దరూ గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలోని ఉదయగిరిలో కొనుగోలు చేసి ఆ గంజాయిని నిమ్మాడ తదితర ప్రాంతాల్లో గ్రాన్కెట్ పరిశ్రమలో పనిచేస్తున్న వ్యక్తులకు విక్రయిస్తుంటాడు. త్రినాధ్ తన స్వగ్రామం నిమ్మాడ జంక్షన్ కు వచ్చినప్పుడు బెవర శ్రీనివాసరావు, తోట వెంకట్, సామ్రాట్ మండలలుతో పరిచయమై వారి వద్ద గంజాయిని కొనుక్కొని సేవిస్తుంటారు. వీరికి గంజాయి అవసరం రాగా త్రినాద్కు ఫోన్ చేయటంతో ఉదయగిరిలో నాలుగు కేజీల 850 గ్రాముల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తి వద్ద గురువారం కొనుగోలు చేసి ఐదు ప్యాకెట్లుగా చేసుకొని నిమ్మాడ జంక్షన్ తిలారు రోడ్డుకు తీసుకువచ్చారు. అక్కడ ఉన్న ప్యాకెట్లు విక్రయిస్తున్న సమయంలో ఎస్ఐ, సిబ్బంది వారిని పట్టుకొని అదుపులోకి తీసకున్నారు. ఈ మేరకు వారి ఉన్న సుమారు ఐదుకేజీల గంజాయితో పాటు, ఐదు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను పాతపట్నం జడ్జీ ముందు హాజరుపరుచుతామని ఆయన తెలి పారు.




## కోటి సంతకాల సేకరణలో కృష్ణ చైతన్య



**నరసన్నపేట, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా పోలాకి మండలం రాళ్లపాడు - గొల్లలవలస - దీర్ఘాశి క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నాయకులు , ప్రజలు , విద్యార్థులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని తీసుకున్న నిర్ణయాన్ని తిప్పికొట్టాలని అన్నారు . పార్టీలో కార్యకర్తలకు పెద్ద పేట వేసి రాబోయే మన ప్రభుత్వం లో కార్యకర్తల ద్వారా పాలన చేస్తామని హామీ ఇచ్చారు . గ్రామ కమిటీలు త్వరగతిన పూర్తిచేసి కేంద్ర కార్యాలయం కి పంపించాలని కోరారు . కార్యకర్తలకు కూటమి నాయకుల ద్వారా గాని అధికారులు ద్వారా గాని ఎలాంటి అన్యాయం జరిగిన , ఆక్రమణ జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షులు చల్ల తవిటయ్య, మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు మండల %బూ% సెల్ అధ్యక్షులు గేదెల త్రినాధరావు, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు గేదెల రాజారావు,మండల వికలాంగుల విభాగం అధ్యక్షులు బోర మన్మధరావు ,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కణితి సత్తిబాబు మండల ఉప అధ్యక్షులు రావాడ అప్పన్నరాజు సర్పంచ్లు పంచిరెడ్డి జగన్ , బోర సోమేష్ ,ఎంపీటీసీలు సురపు జయరాం , పాగోటి తాతబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎం.వి.వి.ఎస్ ప్రసాద్ గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ కళ్లద్దాలతో.. అందుల కళ్ళల్లో వెలుగులు

: ఎమ్మెల్యే గోండు శంకర్




**శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఏఐ కళ్లద్దాల ద్వారా అందుల కళ్ళల్లో వెలుగులు ప్రసరిస్తాయని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం జేమ్స్ మెడికల్ కళాశాలలో అచల హెల్త్ సర్వీసెస్ వారి సహకారంతో పూర్తి అందులకు ఏఐ కళ్లద్దాలను పంపిణి చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్వాపినిల్ దినకర్ పుండ్కర్ పాల్గున్నఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఏఐ కళ్లద్దాల ద్వారా చూపును కల్పించవచ్చని పేర్కొన్నారు. కె ఎఫ్ ఆర్ సి ద్వారా మరిన్ని మెరుగైన ఆరోగ్య సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా జేమ్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్యులకు అందుబాటులో అత్యంతమైన వైద్య సదుపాయాలను కల్పించి శ్రీకాకుళం జిల్లా ప్రజలకు అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జేమ్స్ చైర్మన్ డాక్టర్ బి భాస్కరరావు, వైద్యులు, ఏ ఐ కళ్లద్దాల లబ్ధిదారులు, జేమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సంజీవనివంటిది సుఖీసురక్ష పథకం...!


**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**




**భీమునిపట్నం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 3వ డివిజన్ తోటవీధి సచివాలయంలో మెప్మా ఆధ్వర్యంలో గురువారం 'సుఖీ సురక్ష ' కార్యక్రమం నిర్వహించారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ఏపిడి దొరతో కలసి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ 35 ఏళ్ళు దాటిన మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, మహిళలకు ఆరోగ్య రక్షణ, ఆరోగ్య భద్రత లక్ష్యంగా అనుభవజ్ఞులైన వైద్యులచే వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సలహాలు, సూచనలు అందించడం, అవసరాన్ని బట్టి మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 74 మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, పట్టణంలో నివసించే మహిళల ఆరోగ్యం కోసమే అమలు చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా ప్రస్తుతం రోజుల్లో వివిధ రకాల ఆహారపు అలవాట్లకు లోనవడం వలన మహిళలు అనేక జబ్బులు, రోగాలు కొని తెచ్చుకుంటున్నారని, అందులో భాగమే క్యాన్సర్ అని, ఈ మహమ్మారి రోజురోజుకు త్వరగా వ్యాప్తి చెందుతుందని, ప్రారంభదశలో ఉండేటప్పుడు నివారణ సాధ్యమని, కానీ ఇది థర్డ్ స్టేజ్ కి వస్తే చాలా ప్రమాదమని ఆయన అన్నారు. అందువలన వైద్యుల యొక్క సలహాలను పాటించి క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు తెలుసుకోవడం, సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం, మంచిగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం చేయాలని గంటా నూకరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి దొర, సిఓలు శేఖర్, విజయలక్ష్మి, సి.ఎల్.ఎఫ్ ఆర్పీ శ్రీదేవి తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుబుక్త జోగారావు, జలగడుగుల.మురళి, కుప్పిల. గురుమూర్తి, వియ్యపు. పోతురాజు, కందుల.సుందర్ రావు, సంజీవరావు, వైద్య సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ పార్కింగ్

**- సచివాలయాలకు వెళ్లే దారికి అడ్డంగా...**



**ఆరిలోవ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఆరిలోవ ప్రజలకు మెరుగైన వైద్యం, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షలు ఖర్చుపెట్టి ఒకే చోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సీ ) అదేవిధంగా మూడు సచివాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. కానీ ఆసుపత్రికి, సచివాలయాలకు వచ్చిన వారికి మాత్రం పార్కింగ్ లేక నానా అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే జూన్ 2 జీవీఎంసీ 11వ వార్డు బాలాజీ నగర్ లో ఒకే చోట యు పి హెచ్ సి తో పాటు 13, 20, 30 నెంబర్ గల సచివాలయాలు ప్రజలు అవసరాలు నిమిత్తం అందుబాటులోకి ఉన్నాయి. అయితే ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి వాహనాలు పెట్టే స్థలం లేకపోవడం అదే విధంగా సచివాలయాలకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అదే ప్రాంతంలో ఉన్న కొంత మంది వ్యక్తులకు రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో పదులు సంఖ్యలో కారులు పార్కింగ్ చేసి రోజుల తరబడి వదిలి వేస్తున్నారని, అడుగుతున్న వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని సచివాలయం సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాలకు, ఆసుపత్రికు వచ్చే ఉన్నతాధికారులు కూడా చూసి చూడలేనట్లు వ్యవహరించడం విడ్డూరం అనే చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆసుపత్రి ప్రాంగణంలో బయట వ్యక్తులు పార్కింగ్లు అరికట్టి సమస్య పరిష్కరించాలని రోగుల బంధువులు, ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# సుమారు రూ. 18.47 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

నగర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 6వ జోన్ (గాజువాక) లోని 72, 74, 76, 86 వార్డులలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు 1847.07 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పేర్కొన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తరాంధ్రతో పాటు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. 72 వార్డు పరిధిలోని చిన్న గంట్యాడ, శ్రీనగర్ ప్రాంతాలలో సిసి రోడ్లు, సి సి కాలువలు, కల్వర్టులు నిర్మాణానికి సుమారు రూ. 87.20 లక్షలు, 74 వ వార్డు పరిధిలోని దయాల్ నగర్, అంబేద్కర్ కాలనీ, వియ్యపువానిపాలెం, పెద్ద కోరాడ, దల్లివానిపాలెం, టి జి ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు, సి సి కాలువలు, కల్వర్టులు రిటర్నింగ్ వాల్స్ నిర్మాణానికి సుమారు రూ. 217.95 లక్షలు, 76 వార్డు పరిధిలోని నడిపూరు డైరీ కాలనీ, గాంధీనగర్, రిక్షా కాలనీ, పరిసరాల ప్రాంతాలలో వి ఆర్ సి సి కాలువలు, తారు రోడ్లు నిర్మాణానికి సుమారు రూ. 445.99 లక్షలు, 86వ వార్డు పరిధిలోని చిన్నయాతపాలెం, భారత నగర్, రిక్షా కాలనీ, కూర్మన్న పాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ. 295.93 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని, గాజువాకలోని అన్ని ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగా సుమారు రూ. 18.47 కోట్లతో గాజువాక జోన్ లోని 72, 74, 76, 86 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు,ఆయా వార్డుల కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, ఎ . జె.స్టాలిన్, తిప్పల వంశీ రెడ్డి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు, కార్యనిర్వాహక ఇంజనీరు, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజినీరు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 6న ఐదో జోన్ లో బహిరంగ వేలం :జోనల్ కమిషనర్ బి.రాము



విశాఖపట్నం అక్టోబర్ 23: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు వచ్చే నెల 6న ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ బి.రాము గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు జోనల్ కార్యాలయము నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 22,23,24,28,46,47,57, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 , ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 , గుల్లల పాలెం హాకర్ జోన్ షాప్ లో బ్లాక్-ఎ లో 1 నుండి 20 షాప్ లకు , బ్లాక్-బి లో 21 నుండి 38 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు అలాగే వార్డు నెం 51 (కొత్త వార్డు) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించవచ్చునని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## 10 వ వార్డు లో ఉధృతంగా కోటి సంతకాల సేకరణ

**- వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు**



**ఆరిలోవ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు 71వ బూత్ రాజీవ్ నగర్ లో రెండవ రోజు వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు మడకం కుమారి, కొలుసు సంపత్, ఎస్.రత్తయ్య తో కలిసి ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్కరికి ఈ కూటమి ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా చేస్తున్న విధానాలను వార్డు ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించి కోటి సంతకాల సేకరణ అప్లికేషన్ పైన సంతకాలు సేకరించారు. 71వ బూత్ లో రెండురోజులుగా 250 సంతకాలకు పైగా సేకరణ చేస్తూ ఉత్సాహంగా సాగడం ఆనందం గా ఉంది అని ఈ సందర్భంగా కనకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మీ , యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్, సోషల్ మీడియా ఇంచార్జీ రవీంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తోట గరువు పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు వితరణ




**ఆరిలోవ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఎల్ అండ్ టి కంపెనీ వారు సి ఎస్ ఆర్ నిధులతో 150 బెంచ్ డ్యూయల్ డెస్కులను వితరణ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎల్ అండ్ టి జనరల్ మేనేజర్ కె.వి సుబ్బారావు, సిహెచ్ సూర్యకుమార్ డిఎస్పి సెంట్రల్ జైలు , ఎం శ్రీనివాస్ జైలర్, ఎల్ అండ్ టి సిఎస్ఆర్ టీం హాజరై విద్యార్థుల సమక్షంలో వీటిని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి కే డి భవాని, ఉపాధ్యాయులు చంద్రాజీ , రామకృష్ణ, శ్రీనివాసరావు జగన్నాథం చిన్నమ్మలు పాల్గొన్నారు.

# పీఎంపాలెం లో కోటి సంతకాల సేకరణ

**- పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ**



**మధురవాడ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త చిన్న శ్రీను ఆదేశాలు మేరకు పీఎంపాలెం లో గురువారం పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి చిన్న శ్రీను కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తద నంతరం తాను స్వయంగా అందరిచే సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిరమ్మ కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలి అని ప్రతీ కార్యకర్తకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు విరేకంగా వై. యస్. ఆర్. సీపీ.కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో పేదవాడికి విద్య వైద్య అందుబాటులో లేదు అని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. మెడికల్ కాలేజీలు పేద ప్రజలకు ఆరోగ్యానికి జీవనాడి ప్రైవేట్ పరం చేస్తే పేద వాడికి వైద్యం ఎక్కడ అందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళలు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ఏపీఐఐసీ కార్యాలయంలో రోడ్డు విస్తరణ పై అధికారులతో సమావేశం

**: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణంపై ఆర్డీవో గారితో పాటుగా సంభందిత ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆర్డీవో అయేషా గారితో అన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనులపై ఆరా తీశారు. తదుపరి సమావేశానికి డిజిటల్ గా రోడ్డు నిర్మాణ పనులు,మొత్తం రోడ్డు ఏ విధంగా ఉండబోతోందనేది చూపించే విధంగా టెక్నాలజీని ఉపయోగించి తయారుచేయాలని సూచించారు.రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందించిన పనులపై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత నిబంధనలు పాటించని సంస్థలపై కేసులు

**- జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కె.సతీష్‌బాబు**



**అనకాపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఆహార భద్రత నిబంధనలు అమలు చేయని వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేస్తామని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కె.సతీష్‌బాబు హెచ్చరించారు. వినియోగదారుల ఫిర్యాదు మేరకు గురువారం పట్టణంలోని ప్రముఖ వ్యాపార సంస్థను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలపరిమితి ముగిసిన కొన్ని ఆహార పదార్థాలను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం విలేఖర్లతో సతీష్‌బాబు మాట్లాడుతూ వినియోగదారులు నిశితంగా పరిశీలించాక ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యాపార సంస్థలు వినియోగదారులకు ఇచ్చే ప్రతి రసీదు, ఇన్‌వాయిస్‌లలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు/రిజిస్ట్రేషన్ నంబర్లను స్పష్టంగా ముద్రించాలన్నారు. వినియోగదారులను తప్పుదోవ పట్టించకుండా, ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు కాకుండా ఆధారాలతో వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు విక్రయిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ఆహార పదార్థాల కల్తీ నియంత్రణ, నిబంధనలు పాటించని సంస్థలపై కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ పరిధిలోని నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1915కు, ఆన్‌లైన్‌లోను ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం, నష్టపరిహారం పొందవచ్చన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి

**- కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమం**



**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం టి.సిరసపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు పార్టీ అధ్యక్షులు లిగౌ.శ్రీ.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డేడ జగ్గప్పారావు అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా హాజరైనబి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తబి బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చినాయుడు,గ్రామ సర్పంచ్ మద్దాల ధనలక్ష్మీ నాగఅప్పారావు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాయుడు అప్పలనాయుడు,సీనియర్ నాయకులు చినబాబులు మరియు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మల్లవరం రవీంద్ర రాజు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న పులివెందుల ఎమ్మెల్యే

**- మంత్రి కొల్లు రవీంద్ర**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ మరియు అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువురు నాయకులు వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అవినీతి, మద్యం దోపిడి మరియు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జగన్ అంటేనే అసత్య ప్రచారాలకు, శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్" అని అన్నారు. మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని అన్నారు. సంపూర్ణ మద్య నిషేధం పేరుతో ప్రజలను మోసం చేసి, చివరికి నకిలీ బ్రాండ్లతో లక్ష కోట్ల రూపాయల దోపిడి చేసిన ఘనుడు జగన్ అని ఆరోపించారు.జగన్ పాలనలో నకిలీ మద్యం తాగి 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. జగన్ హయాంలో మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా నగదు ఆధారిత అవినీతి వ్యవస్థ నడిచిందని



అన్నారు. సిట్ విచారణలో అనేక వాస్తవాలు బయటపడుతున్నాయని, ఇప్పటికే అరెస్టులు కూడా జరిగాయని తెలిపారు.టీచర్ల చేత మద్యం పంపిణీ చేసిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తోందని, "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ద్వారా ప్రజలే మద్యం నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం జగన్ చేస్తున్నారని, ప్రజలు ఆ తప్పుడు ప్రచారాలకు లోను కాకుండా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# కొయ్యూరు జడ్పిటిసి నూకరాజు హత్య కేసులో నిందితులు అరెస్టు

**- పక్కా ప్రణాళికతోనే హతమార్చారు**

**- సివిల్ కేసులో పోలీసుల రక్షణ కల్పించలేము**

**- హత్య కేసు వివరాలు వెల్లడించిన అనకాపల్లి డీఎస్పీ శ్రావణి**



**నర్సీపట్నం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** కొయ్యూరు జెడ్పీటీసీ నూకరాజు హత్య కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు అనకాపల్లి డీఎస్పీ శ్రావణి తెలిపారు. గురువారం రోలుగుంట పోలీస్టస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. సివిల్ కేసుల్లో పోలీసులు రక్షణ కల్పించలేరని. ఈ హత్య పక్కా ప్రణాళికతోనే చేశారని ఆమె తెలిపారు కేసు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని మరి కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారిస్తామని తెలిపారు. అజయ్ కుమార్ ప్రోత్సాహంతోనే హత్య చేసినట్లు ముద్దాయిలు తెలిపారు. రోలుగుంట మండలం ఎంకే.పట్నం రెవెన్యూలో గల చటర్జీపురం గ్రామంలో సర్వే నెంబరు 139నందు 10.83 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి విషయమై చట్టర్జీపురంకు చెందిన విషయమై కొందరు మృతుడు వారా నూకరాజు భూమి కొన్నప్పటి నుండి భూమి హక్కుదారు మిగతా విషయంలో గొడవులు జరుగు తున్నాయి. ఈ భూమి విషయంలో నర్సీపట్నం కోర్టు నందు సివిల్ దావా కూడా నడుస్తోంది. 2023వ సంవత్సరంలో ఇరువర్గాల వారు గొడవలు పడగా, ఆ సమయంలో ఇరువర్గాలపై రోలుగుంట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి ముద్దాయిలను జైలుకు పంపించారు. ఆ సమయంలో ముద్దాయిలు కర్రలతో దాడి చేయగా వారా నూకరాజు కుమారుడు అయిన వారా కన్నబాబు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా వారు చిన్నచిన్న గాయాల పాలయ్యారు. అనంతరం రోలుగుంట పోలీస్వారు, రోలుగుంట తహశీల్దార్ సమక్షంలో ఇరువర్గాలు గొడవలు పడకుండా బైండోవర్ చేశారు. తదనంతరం ఈ ఏడాది మార్చి నెలలో మృతుడు వారా నూకరాజు, అతని అనుచరులు సదరు భూమిలో ఉన్న అరటి తోటను నరికివేయగా, అప్పుడు కూడా గొడవలు జరిగి ముద్దాయిలు ఇచ్చిన ఫిర్యాదుపై రోలుగుంట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 20న 11 గంటల సమయంలో వారా నూకరాజు, మరికొంత మందితో కలిసి సదరు భూమి వద్దకు వస్తున్న సమయంలో కేదారి రాజుబాబు చూసి నీలాపు అప్పలనాయుడుకు ఫోన్ చేసి వారా నూకరాజు, మరికొంత మందితో కలిసి సదరు భూమి వద్దకు వస్తున్నారని, వారా నూకరాజును చంపడానికి ఇదే సరైన సమయమని చెప్పగా అంతట నీలాపు ఎరుకన్న, నీలాపు లక్ష్మణ్, కేదారి రాజేశ్వరి, ఈదల రాజేశ్వరి, నీలాపు అప్పలనాయుడు. నీలాపు అప్పలనాయుడు కత్తులు, కర్రలు పట్టుకొని అక్కడి వచ్చారు. దీంతో వారా నూకరాజు కూడా ఒక కర్రను పట్టుకోని అక్కడకు వచ్చాడు. ఇంతలో వారా నూకరాజు, అతని అనుచరులు కింద మడిలో ఉన్న అరటి తోటను నరికి పై మడికి కూడా వచ్చి అరటి తోటను నరుకుతుండగా ముద్దాయిలు గట్టిగా కేకలు వేస్తూ కత్తులు, కర్రలు పట్టుకొని వారి వైపుకు పరిగెత్తగా వారా నూకరాజుకు చెందిన అనుచరులు అక్కడ నుండి పారిపోయారు. అదే వారా నూకరాజు ఒక్కరే అక్కడ ఉండటంతో మొదటిగా నీలాపు అప్పలనాయుడు తన వద్ద ఉన్న కర్రతో వారా నూకరాజు తల వెనుక భాగంలో గట్టిగా కొట్టగా వారా నూకరాజు కిందపడిపోయాడు. అనంతరం కేదారి రాజుబాబు తన చేతిలో ఉన్న కత్తితో వారా నూకరాజు యొక్క తల ఎడమ వైపు భాగంలో రెండు సార్లు గట్టిగా కొట్లాడు. మిగతా వారు కర్రలతో కొట్టారు. ఆ సమయంలో నీలాపు లక్ష్మణ్ తన వద్ద ఉన్న బాణంతో వారా నూకరాజు పక్కన ఉన్న వ్యక్తిపై దాడి చేయగా అతని ఎడమ చేతి బోటన వేలుకు రక్తగాయమైంది. అంతటా వారా నూకరాజు మృతి చెందాడు. అనంతరం వారు నూకరాజును చంపడానికి ఉపయోగించిన కర్రలను, కత్తులను పాకకు కొంత దూరంలో పడేసి, పోలీసులకు దొరకకుండా ఉండుటకు ఎంకే.పట్నం వైపు ఉన్న కొండలలోకి పారిపోయాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న 11.30 గంటల సమయంలో నిందితులు పశువులకి రెండు రోజుల నుంచి నీరు, దాణా లేనందున పశువులకి నీరు పెట్టడానికి రాగా అదే సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు. కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న అజయ్ కుమార్ ను విచారణ చేస్తామని డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుందని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు పాల్గొన్నారు




## పాలకొండ నుండి పంచారామాల దర్శనానికి ప్రత్యేక సర్వీసులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కార్తీకమాసంలో పంచరామాల క్షేత్ర దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పట్నాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పంచారామాల దర్శనానికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. అక్టోబరు 26, నవంబర్ 9, 16 తేదీల్లోని పాలకొండ కాంప్లెక్స్ నుంచి సాయంత్రం మూడు గంటలకు బయలుదేరి ఐదు పంచారామాల పుణ్యక్షేత్రాలను సోమవారాల్లో దర్శింపచేసి మంగళవారం ఉదయం ఏడు గంటలకు పాలకొండ కాంప్లెక్కు చేరుతాయన్నారు. అలాగే శబరిమలై, శ్రీశైలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం బ్యాచ్ల వారీగా సంప్రదిస్తే బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్. వి.రమేష్, ఆర్టీసీ ఉద్యోగులు లంక రాము, ఉమామహేశ్వరరావు, భాసురు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఆధునిక వ్యవసాయాభి వృద్ధికే

## గిరిజనులకు మినీ ట్రాక్టర్ల పంపిణీ

**– పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్**



**సీతంపేట అక్టోబర్ 23 :** సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజనులకు ఉధ్యానవన శాఖ ద్వారా మిద్ -2019-20 పథకం ద్వారా 50% సబ్సిడీపై ఈరోజు ఐటీడీఏ సీతంపేట ఆవరణంలో మిద్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఐదుగురు గిరిజన రైతులకు మినీ ట్రాక్టర్లు (4 వీల్ డ్రైవ్) సీతంపేట, భామిని, బూర్జ, సారవకోట రైతులకు ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ చేతుల మీదుగా ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా పీవో గిరిజన రైతులతో ముచ్చటిస్తూ మినీ ట్రాక్టర్ ఇవ్వడం వల్ల రైతులు వాటి వినియోగం, వారి అభివృద్ధితో పాటుగా గ్రామంలో మిగిలిన రైతులకు కూడా వ్యవసాయంలో సహాయం తోడ్పాటు చేసి వ్యవసాయం, ఉద్యానరంగంలో అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఓ వెంకటి గణేష్, డిడి అన్నదొర, డైప్యూటీ డిఈఓ రామ్మోహన్ రావు, మహీంద్రా కంపెనీ మేనేజర్ శేషు, హాజరయ్యారు.

## వాహనదారులు తప్పక హెల్మెట్లు ధరించాలి : ఎం.రాజేష్



**సీతానగరం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించుకొని వాహనాలను నడపాలని వాహనా ఎస్సై ఎం రాజేష్ అన్నారు మండలంలోని చినబోగిలి జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో చర్యలో భాగంగా ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని 18 ఏళ్ల నిండిన యువకులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నలపరాదని ప్రభుత్వ నిబంధన మేరకు పాటించాలని అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 40 మందికి క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు




**సీతంపేట, మేజర్ న్యూస్ :** సీతంపేట ఏరియా ఆసుపత్రిలో జెమ్స్ వైద్యులచే నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు 40 మంది రోగులు హాజరయ్యారు. వీరికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలను నిర్వహించారు. వీరిలో నలుగురిని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ డిప్యూటీ డియంహెచ్ వో విజయ పార్వతి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ బి.శ్రీనివాసరావు, జెమ్స్ వైద్యులు డాక్టర్ మానస, డాక్టర్ తమయ, డాక్టర్ కీర్తన, డాక్టర్ జాన్వి, డాక్టర్ రేష్మ, డాక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు వరం.. (డిఈఐసి) జిల్లా సత్వర చికిత్సా కేంద్రం

**– ఆర్.బిఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**పార్వతీపురం, అక్టోబర్23, మేజర్ న్యూస్ :** బాలలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ అందజేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు డిఈఐసి వైద్యులు,సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని (డిఈఐసి) గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి ప్రతీ రోజూ ఎంత మంది బాలలకు వైద్య సేవలు అందిస్తున్నారు, గుర్తించిన వైకల్యాలు,ఎదుగుదల లోపాలు చికిత్సా,థెరపీ, ఉపకరణాల ద్వారా ఏమేరకు మెరుగు పడుతున్నాయి.

అలాగే బాలల్లో పుట్టుకతో వ్యాదులు గుర్తించిన వారెవరైనా చికిత్స పొందుతున్నారా వివరాలపై ఆరా తీసి నివేదికలు పరిశీలించారు. ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 26 మందికి శస్త్ర చికిత్సల ద్వారా లోపాన్ని సరిచేయడం,700 మందికి వివిధ థెరపీ ల ద్వారా 4డి సమస్యలు తీవ్రత చెందకుండా నివారించడం జరిగిందన్నారు. కేంద్రంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ అనువంశికంగా లేదా ఎదుగుదల క్రమంలో వివిధ కారణాలచే పిల్లల్లో శారీరక,మానసిక వైకల్యాలు, లోపాలు, వ్యాదులు సంభవించవచ్చని ముఖ్యంగా పుట్టుకతో లోపాలైన డౌన్స్ సిండ్రోమ్, గ్రహణ మొర్రి,వంకర పాదాలు,వినికిడి లోపం,గుండె జబ్బులు,రేటినోపతి అలాగే ఎదుగుదల లోపాలైన మాటలు నేర్చుకోవడంలో ఆలస్యం, ఆటిజం,దృష్టి సమస్యలు,జ్ఞాన పరంగా వృద్ధి ఆలస్యం మొదలగు సమస్యలను క్షేత్ర స్థాయిలో వైద్యులు,సిబ్బంది త్వరగా గుర్తించి డిఇఐసి కేంద్రానికి చేర్చాలని ఇందుకు ఆర్.బిఎస్.కె ఉచిత వాహనాన్ని సద్వినియోగం చేయాలన్నారు. ఇక్కడ చికిత్స,థెరపీల ద్వారా చాలా వరకు సమస్య నుండి మెరుగుపడేందుకు వైద్యులు,సిబ్బంది కృషి చేయాలని తద్వారా బాలల భవిష్యత్ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో డిఈఐసి పిల్లల వైద్య నిపుణులు డా ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు కె. సౌజన్య, థెరపిస్ట్ లు వై.లక్ష్మీనారాయణ, కృష్ణవేణి,స్వాతి సిబ్బంది ఉన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు

### నియోజకవర్గ సమస్యలు వివరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలసి పాలకొండ నియోజకవర్గం లో పలు సమస్యలపై లేఖ ద్వారా పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ విన్నవించారు.దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**బలిజిపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** మండలంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. వినీత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వర్ రావు పిడి బాలకృష్ణ తెలియజేశారు ఇటీవల అండర్ 17 విభాగంలో బలిజిపేట సీతానగరం భోగాపురం లో జరిగిన మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు కొద్ది రోజులలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యల పరిష్కారానికై జీపు యాత్ర




**పాచిపెంట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో గురువారం జీపు యాత్ర కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థులకు నష్టపరిహారం 50 లక్షల రూపాయలు చెల్లించాలి, ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా 3000 రూపాయలు మెస్ చార్జీలు పెంచాలని, సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని పలు డిమాండ్లను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యాసంఘ నాయకులు సిపిఎం పార్టీ కార్యదర్శి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు సంరక్షణ పథకం నిధులు మంజూరు చేయాలి




**నెల్లిమర్ల, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ఆడపిల్లల సంరక్షణ పథకం నిధులు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2005లో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపచేశారని చెప్పారు. ఈ పథకం అమలుకు ఎల్ఐసి తో ఒప్పందం చేసుకుని బాండ్లు కూడా జారీ చేశారని అన్నారు. గడువు ముగిసిన లబ్ధిదారులకు నగదు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు కార్యాలయాలు చుట్టూ తిరుగుతు న్నారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు ఆయా ప్రభుత్వాలు ప్రజలు మెప్పుకోసం పథకాలు అమలు చేయడం తరువాత వాటిని నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారిందని చెప్పారు. అమలు కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆడపిల్లల సంరక్షణ పథకం నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలపై రాజకీయాలు తగదు

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు**




**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలపై రాజకీయాలు చేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు మండిపడ్డారు. విజయనగరం డి.ఎన్.ఆర్ అమర్ భవన్ లో గురువారం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి కామేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసిఎన్ఎఫ్)లో ఇంటర్నల్ కమ్యూనిటీ రిసార్ట్స్ పర్సనల్ విధి నిర్వహణలో ఉన్న ఎనిమిది మందిని రాజకీయ ఒత్తిడి కారణంగా ఉద్యోగాలు తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లాలో గజపతినగరం నియోజకవర్గంలో బొండపల్లి, గంట్యాడ, మెంటాడ మండలాల్లో 10 మంది ఐసిఆర్పీ లుగా గత ఏడు సంవత్సరములుగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకపోయినప్పటికీ పనిచేస్తున్న వీరిని స్థానిక రాజకీయాల ఒత్తిళ్ళతో ఉద్యోగాలను నిలుపుదల చేయడం సమంజసం కాదన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ను, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ను సమస్య పరిష్కరించాలని కోరినప్పటికీ రవాణా సౌకర్యం లేని ప్రాంతాలలో సుదూర ప్రాంతాలకి ఉద్యోగాలు చేయండి లేకపోతే మానేయండి అని వాళ్లకి చెప్పడం అన్యాయమన్నారు. స్థానిక మంత్రి స్పందించి వీరిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రస్తుతం ఉన్నచోటే వీరికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కృష్ణ, కే.జ్యోతి, వి. లక్ష్మి, ఎస్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## క్రాప్ బుకింగ్‌పై సమీక్ష.. సమయానికి పంటల నమోదు పూర్తి చేయాలి



**బాడంగి, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్) :** స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో జిల్లా వ్యవసాయ అధికారి భారతి గురువారం క్రాప్ బుకింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి గ్రామ వ్యవసాయ అధికారి తమ లాగిన్‌లోకి వచ్చిన అన్ని పార్సెల్స్ తప్పనిసరిగా బుక్ చేయాలని సూచించారు. అలాగే, పంటలేని భూములు, నాన్ అగ్రికల్చర్ మరియు ఆక్వా కల్చర్ బీడు భూములను ఖచ్చితంగా గుర్తించి, సకాలంలో పంటల నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల పంటల వివరాలు సరైన రీతిలో నమోదు కావడం ద్వారా ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు సమయానికి చేరుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. సూర్య ప్రకాష్ పాల్గొని, క్రాప్ బుకింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహాయకులకు మార్గనిర్దేశం చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలు ప్రయివేటీకరణతో పేదలకు మెరుగైన వైద్యం దూరం




**నెల్లిమర్ల, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యకళాలలు ప్రయివేటికరణతో పేదలకు మెరుగైన వైద్యం, విద్య దూరమవుతోందని నెల్లిమర్ల నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు నెక్కలనాయుడు బాబు పేర్కొన్నారు. మండలంలోని మొయిదలో ప్రభుత్వ వైద్యకళాశాలకు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా గురువారం కోటి సంతకాలు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి వైసిపి మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడంతో పాటు వైద్యవిద్యను అందించాలని వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాలలు నిర్మాణం చేపడితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేటీకరించడం దారుణమన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రయివేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య అందనంత దూరమవుతోందని చెప్పారు. లక్షల కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు ధారదత్తం చేయడం దారుణమన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నెల్లిమర్ల పట్టణంలో ఈనెల 18న నియోజకవర్గం స్థాయిలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలా కాకుండా కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. కోటిసంతకాల సేకరణ, గ్రామ కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాదిన్నరలోనే ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని డైలామాలో లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. ప్రతిపక్షనాయకులను అడగడానికి మొఖం చెల్లడం లేదన్నారు. వైసిపి హయాంలో లబ్ధిదారులకు అన్ని పథకాలు అందేవని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు తులసి, వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు, కౌన్సిలర్ చిక్కాల సంతోష్ కుమార్, నగరపంచాయతీ వైసిపి ఉపాధ్యక్షులు నల్లి శ్రీను, వైసిపి నియోజకవర్గ ప్రచార అధ్యక్షులు కోట్ల పైడినాయుడు, వైద్యవిభాగం అధ్యక్షులు గురాన అప్పారావు, నాయకులు అంబళ్ల కిరణ్, తుమ్మ్మ నారాయణమూర్తి, మద్దిల వాసు, పతివాడ అప్పన్న, లెంక గోవింద, రెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## అపరాల పంటలో సస్య సంరక్షణ విధానాలపై శిక్షణ కార్యక్రమం

**– పాల్గొన్న ఆత్మ పిడి శ్రీనివాసరావు**



**బొబ్బిలి, అక్టోబర్ 23: మేజర్ న్యూస్ :** ఆత్మ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అలజంగి గ్రామంలో రైతులకు వరి మరియు అపరాల పంటలో సస్య సంరక్షణ విధానాలపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి ఆర్ శ్రీనివాసరావు, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కెల్లా లక్ష్మణరావు మరియు శాస్త్రవేత్త తేజేశ్వరరావు బొబ్బిలి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సహాయకులు ఎం.మధుసూదన్ రావు హాజరయ్యారు. దీనిలో రైతులకు ప్రస్తుతం ఉన్న వరి పంటపై ఉన్న వివిధ రకాల తెగుళ్లు మరియు చీడపీడలపై అవగాహన కలిగిస్తూ సమయస్ఫూర్తిగా అదేవిధంగా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి మాత్రమే పురుగుమందులు కొట్టడం అలవాటు చేసుకోవాలి తప్ప పూర్తిగా వ్యాపారస్తులు డీలర్స్ మీద ఆధారపడడం వలన ఒకటికి రెండుసార్లు పురుగుమందులు కొట్టే పరిస్థితి దాపురించిందని చెప్పారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రధానంగా వారిపై పూడ తెగులు వెన్ను పై వెన్ను కుళ్ళు లేదా మొదలుకొల్లు మరియు అగ్గి తెగులు ప్రస్తుతం ఉన్నాయని వీటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ రైతులు విధిగా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి సూచన సలహాలు మీదుగా వ్యవసాయం చేయాలని తెలిపారు. రాబోయే అపరాలు దిగుబడులు సాధించడం కోసం ఏ ఏ పద్ధతుల పాటించాలని కూడా రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. వ్యవసాయ సిబ్బందిని సంప్రదించకుండా డీలర్లను సంప్రదించడం వలన కలిగే నష్టం ఖర్చుతో పాటుగా అనవసరమైన పురుగుమందులు కూడా కొట్టవలసిన దాపరికం వచ్చింది.

ఖరీదైన మందులు కొడితేనే తెగుళ్ల అరికట్టగలమని తక్కువగా ఖరీదైన మందులు తెగులును అరికట్టలేవు అనేది అవాస్తవం. దీని దృష్టిలో పెట్టుకొని అవసరం మేరకు పురుగుమందులు వాడాలని సరైన తెగులును గుర్తించిన తర్వాతే పురుగుమందు పిచికారి చేయాలని రైతులుగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు టమాట మరియు వంగ నారు మొక్కలను రైతులకు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు భారీగా పాల్గొనడం జరిగినది అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకురాలు పెంట లత మరియు వేణుగోపాల్ పాల్గొనడం జరిగింది.

## కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**బొబ్బిలి అక్టోబర్ 23: మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ఎస్పి ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు గురువారం బొబ్బిలి కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని పట్టణ సిఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, బొబ్బిలి పట్టణంలోని వాసు జూనియర్ కాలేజ్, తాండ్రపాపారాయ జూనియర్ కాలేజ్ మరియు గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్‌లలో, 'లైంగిక వేధింపుల నుండి మహిళలను మరియు పిల్లలను రక్షించడంలో విద్యార్థుల పాత్ర' అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## నిర్వాసితుల సమస్యలపై జాప్యం వద్దు

**– జిల్లా కలెక్టర్ ముందు సమస్యలను ప్రస్తావించిన బంగార్రాజు**



**భోగాపురం, అక్టోబర్ 23: మేజర్ న్యూస్ :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ప్రభుత్వానికి భూసేకరణ చేపట్టే విషయంలో చాలామంది రైతులకు అన్యాయం జరిగిందని, తక్షణమే వీటిపై దృష్టి సారించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్‌ను నేరుగా రైతులతో కలిసి ప్రధానమైన అంశాలను వివరించారు.

ఇప్పటికే ఆర్డీఓ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, పెద్ద మనసుతో రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని మరొక్క మారు కోరారు. పరిశీలించి రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని బంగార్రాజుకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ రాము, మండల తెలుగు రైతు అధ్యక్షులు రీసు రమణ మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలను వ్యతిరేకిస్తూ 70 వేల సంతకాల సేకరణ లక్ష్యం

**– వైద్య కళాశాలల ప్రైవేటుకరణ నిరుపేద వర్గాల వారికి తీవ్ర నష్టం – కూటమి ప్రభుత్వ తీరును తప్పు పట్టిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ**



**పూసపాటిరేగ, అక్టోబరు 23, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలను నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పి ఫోర్ తో ప్రైవేట్ కరించడం వలన బడుగు, బలహీన వర్గాల వారికి వైద్య సీట్లు అందని ద్రాక్షలా మారిపోతుందని, అందుకు వ్యతిరేకంగా జగన్ ఆదేశాల మేరకు కోటి సంతకాల ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పూసపాటిరేగ వైకాపా పార్టీ కార్యాలయంలో పూసపాటిరేగ, భోగాపురం మండలాల పార్టీ నాయకులతో సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యక్రమంలో బడ్డుకొండ మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించే నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలను పి ఫోర్ పేరుతో ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఈ విధానాన్ని అడ్డుకునేందుకు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి 70 వేల సంతకాలను సేకరించడమే లక్ష్యంగా తీసుకున్నట్లు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు స్పష్టం చేశారు. 2019-24 సంవత్సర మధ్యకాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పేద విద్యార్థులకు వైద్య సీట్లు దక్కాలన్న ఉద్దేశంతో రూ.8, 500 కోట్ల వ్యయంతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తే ఇప్పుడు ఉన్న కూ టమి ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రైవేటీకరించిన వైద్య కళాశాలను తన పార్టీ నాయకులకు అప్పగించి లబ్ధి చేకూర్చేం దుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బొడ్డు కంద ఘాటుగా విమర్శించారు. ఈ నెల 28న వైద్య కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ నియోజకవర్గంలోని నెల్లిమర్ల మండలం రామతీర్థం నుండి నెల్లిమర్ల తాసిల్దార్ కార్యాలయం వరకు కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి తాసిల్దార్‌కు వినతిపత్రం కూడా అందించడం జరుగుతుందని బడ్డుకొండ స్పష్టం చేశారు. నవంబరు 19 నాటికి ఈ సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి చేస్తామన్న ఆశాభావాన్ని బడ్డుకొండ వ్యక్తం చేశారు. గ్రామాలలో 300 కుటుంబాలకు 80 మంది కార్యకర్తలు బాధ్యత తీసుకొని వైకాపా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మోసాలపై వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ వలన పార్టీ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు జరిగిన అన్యాయం వాస్తవమేనని, రానన్న జగన్ ప్రభుత్వంలో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని జగన్ భరోసా ఇచ్చిన విషయాన్ని నాయుడు బాబు గుర్తు చేశారు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లి బాగా పనిచేసిన కార్యకర్తలకు ఐడి కార్డులను అందజేయడమే కాకుండా ఇన్సూరెన్స్ వర్తించే విధంగా పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు నాయుడు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ, భోగాపురం వైకాపా మండలాల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, పూసపాటిరేగ యువజన మండల అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, చంటి రాజు, వైకాపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మహంతి జనార్దన్ రావు, భోగాపురం మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు త్రినాధరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల హక్కు అయిన ప్రభుత్వ వైద్య కళాశాలు కాపాడుకుందాం



**– వైకాపా అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు**

**గుర్ల అక్టోబర్, 23 మేజర్ న్యూస్ :** ప్రజల హక్కు అయిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకుందామని మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. గురువారం గుజ్జంగ వలస గ్రామంలో ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అట్టడుగున ఉన్న విద్యార్థులకు వైద్య విద్య నందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన వైద్య కళాశాలలను కూటమి సర్కారు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు కోటి సంతకాలు తో తమ వ్యతిరేకతను వ్యక్తీకరించాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుల ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాలు కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.ప్రభుత్వ వైద్య విద్య పేద విద్యార్థులకు అందకుండా కూటమి సర్కారు చేస్తున్న యత్నాలను ప్రజలకు వివరించారు.ఈ మేరకు కర పత్రాలు ఆవిష్కరించి ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సీర అప్పలనాయుడు, బెల్లాన బంగారు నాయుడు గ్రామ పెద్దలు అట్టాడ రామకృష్ణ,రెడ్డి అప్పల నరసయ్య,మురళి,భాస్కరరావు,అట్టాడ అప్పలరాజు, లక్ష్మీనాయుడు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే వరకు పోరాడుతాం

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 6,400 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డి.విరాజ్**



**బొబ్బిలి, అక్టోబర్ 23: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతా ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు గురువారం బొబ్బిలి కేంద్రంలో ఉన్న వేణుగోపాల స్వామి సెంటర్ వద్ద బహిరంగ సభ ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జీ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి, మస్తాన్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107, 108 జీవోలు తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టి యువగలం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తాం, పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటు కరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 6,400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీనీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. విజయనగరం జిల్లా కార్యదర్శి నీలబోను. నాగభూషణ్ సిపిఐ జిల్లా కార్యదర్శిఒమ్మి రమణ. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు బుగత అశోక్. రాజాం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి యాదవ్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ మన్యం జిల్లా కార్యదర్శి బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

# ఎస్సీ కుటుంబాలకు కరెంట్ కష్టాలు



**బొబ్బిలి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం అలజంగి పెద ఎస్సీ వీధిలో సుమారు మూడు వందల నిరుపేద కుటుంబాలవారు నివసిస్తున్నారు. 2012 వ సంవత్సరములో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హాయాంలో ఎస్సీ,ఎస్టీ కులస్తులకు 200 యూనిట్లు ఫ్రీ కరెంటు మంజూరు చేసింది. అప్పటి నుండి ఇంతవరకు ఒక్కరూపాయి కూడా కరెంటు బిల్లు కట్టలేదు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్న పాలంగా రీడింగ్ తీసి అధిక మొత్తంలో కరెంటు బిల్లులు కట్టమని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వేల సంఖ్యలో కరెంటు బిల్లులు కట్టమంటే ఎలా కట్టాలని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించకపోతే తక్షణమే కనెక్షన్ తొలగిస్తామని భయపెడుతున్నారని అన్నారు. ఆ గ్రామానికి చెందిన రేజేటి శారదాకు 52,723/-రూపాయలు,రేజేటి రమణకు 56,062/-రూపాయలు,యజ్జల రవికి 36000/-రూపాయలు,యర్రారపు సరోజనమ్మకు 20000/-రూపాయలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎస్సీ కాలనీలో ప్రతీ కుటుంబానికి వేళల్లో కరెంటు బిల్లులు రావడం గమనార్హం. ఇలా అధిక మొత్తంలో కరెంటు బిల్లులు వస్తే కూలి పనులు చేసుకునేవారము ఎలా కట్టగలమని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎస్.రామసుందర్ రెడ్డి ని మరియు నూతన ఎస్పీ శ్రీ ఏ.ఆర్.దామోదర్‌ని గురువారం శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్‌ని ఎమ్మెల్యే బేబినాయన కలిసారు.అనంతరం పలు అంశాలను గురించి జెసితో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ధాన్యం సేకరణ, ఇండోర్ స్టేడియం పురోగతి, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాజా కాలేజ్ వరకు రోడ్డుకు నూతన ప్రతిపాదన గురించి చర్చించారు. ఎమ్మెల్యే బేబినాయన తో పాటు బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు ఉన్నారు.

## బాలికల భద్రతపై ప్రత్యేక నిఘా : డీఎస్పీ గోవిందరావు వెల్లడి



**భోగాపురం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** భద్రత విషయంలో ఎప్పటికప్పుడు పోలీసులు నిఘా ఉంటుందని, భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని డిఎస్పి ఆర్ గోవిందరావు వెల్లడించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సీఐ దుర్గాప్రసాద్ ఎస్ఐ పాపారావుతో ఆయన సందర్శించారు. ప్రొటెక్షన్ వాల్, నిఘా కెమెరాల పనితీరు, సిబ్బంది పని వేళలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై డి.ఎస్.పి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించి వారిలో మరింత చైతన్యం కల్పించే సందేశాలను వివరించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సామర్థ్యపు విలువలు ప్రతి ఒక్క విద్యార్థినికి ఉండాలని ఏదైనా అనుకోని సంఘటన ఎదురైనప్పుడు ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేశారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర నిర్వీర్యమా..?

## – మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆరోపణలు



**తెర్లాం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ప్రజాప్రతినిధుల పాత్ర నిర్వీర్యమేనా అంటూ కుసుమూరు రంగప్ప వలస లోచర్ల పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు ఆరోపించారు. గురువారం స్థానిక వెలుగు సమావేశ భవనంలో మండల అధ్యక్షురాలు నర్సిపల్లి ఉమా లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో రేగి రాంబాబు వ్యాఖ్యానంలో ప్రారంభమైన సమావేశంలో తొ లుత రెవెన్యూ వ్యవసాయ శాఖలు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు తమ నివేదిక చదువుతున్నప్పుడు కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యం నాయుడు నాయుడు మాట్లాడుతూ యూరియా పంపిణీ కార్యక్రమంలో సర్పంచులు పాత్ర ఉండదా.. వారికి తెలియజేయవలసిన బాధ్యత అధికారులకు లేదా అన్న అంశం పైన అధికారులను ఆయన అడిగారు. అందుకు సమాధానంగా వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు సమాధానం ఇస్తూ రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ జరుగుతున్న ఎరువులు పంపిణీ పై మా అధికారి సిబ్బంది ఎంపిఇ లుకు తాము ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ జరగాలని సూచించామని అయితే మండల పరిధిలో తమకి ఎక్కడ ఫిర్యాదులు రాలేదని కుసుమూరు తప్ప మరి అక్కడ ఏ విధమైన ఆరోపాలన చేయలేదని ఆయన సమాధానం ఇచ్చారు ఒకవేళ అలా జరిగి ఉంటే ఇకమీదట తామే స్వయంగా వచ్చి ప్రజాప్రతినిధులతో మాట్లాడి పంపిణీ కార్యక్రమం చేపడతామని అందు కు మీరంతా సహకరించాలని ఆయన కోరారు.

అనంతరం అన్నదాత సుఖీభవ ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం వాటికి మంజూరైన నిధులు వివరాలు తెలియజేశారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారి జె . త్రినాధ రావు తమ నివేదికను చదివి వినిపించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మరుగుదొడ్ల నిర్వహణ పదవ తరగతి విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్ల పైన తదితర అంశాలు చదివి వినిపించారు. అదేవిధంగా రెవెన్యూ విభాగంలో సివిస్డిటి అల్లు స్వర్ణలత స్మార్ట్ కార్డుల పంపిణీ పై వివరాల అందించారు. రంగప్ప వలస గ్రామ సర్పంచ్ శనపతి రాంబాబు స్మార్ట్ కార్డులు పంపిణీ పై కొంతమందికి అర్హులకు రాలేదని వాటి వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. అందుకు ఆమె సమాధానం ఇస్తూ స్మార్ట్ కార్డులు పంపిణీ 95 శాతం పూర్తయిందని మిగిలిన ఐదు శాతం వలసవలస వెళ్లిన వారి కార్డులు అలాగే కొన్ని ప్రింటింగ్ కాకపోవడం వలన రాకపోవడం అవి కూడా వచ్చే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆమె బదులిచ్చారు. అనంతరం ఉపాధి హామీ పథకంపై సుశీల మాట్లాడుతూ 2026- 27 ఆర్థిక సంవత్సరంలో పనులు గుర్తింపు పైన పలు రకాల సూచనలు అందించారు. అలాగే స్త్రీ శిశు సంక్షేమం పైన బాడంగి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిని వరహాలమ్మ తమ నివేదిక చదివి వినిపించారు. అలాగే విద్యుత్ శాఖ పై ఏ. ఇ .శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించామని ఇటీవల తుఫాను వర్షాలకు విద్యుత్ స్తంభాలు పడిపోయిన స్థానంలో కొత్త వాటిని వేసి విద్యుత్ సమస్య లేకుండా చేశామని ఆయన తెలిపారు . గంగన్నపాడు సర్పంచ్ కోట సరోజిని విద్యుత్ తీగలు స్కూలు భవనానికి దగ్గర్లో ఉన్నాయని చెట్టుకొమ్మలు తగిలి కరెంటు అప్పుడప్పుడు అంతరాయం కలుగుతుందని ఆ కొమ్మలు కొట్టించి విద్యుత్ సరఫరా జరిగాలా చూడాలని ఏ. ఈ.దృష్టికి ఆమె తీసుకువెళ్లారు అందుకు ఆయన తప్పనిసరిగా కొమ్మలు కొట్టించి విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ గృహ నిర్మాణం తదితర శాఖల వారు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉమా లక్ష్మీ తో పాటు వైస్ ఎంపీపీలు చేపే న సత్యనారాయణ పెనుమత్స రమాదేవి ఎంపీడీవో రేగి రాంబాబు విద్యాశాఖ అధికారి జె . త్రినాధ రావువ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ ఏ ఎస్ ఐ జి భాస్కరరావు తెర్లాం పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉపవైద్యాధికారులు అధికార అధికారంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ బడ్జెట్ తీర్మా నాన్ని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.

# గురుకుల బాలికల విద్యాలయం వద్ద ఆక్రమణలు తొలగించండి



**చీపురుపల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** పట్టణంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ బాలికల గురుకల విద్యాలయం ప్రహరీని ఆనుకొని అక్రమంగా ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగిం చాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణలు కారణంగా గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలకు రక్షణ కరువవుతుందని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద దళిత నాయకులతో పాటు ఆయన విలేకరులతో గురువారం మాట్లాడారు. తునిలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకొని గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అధికారులు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థినిలు చదువుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలో చేరిన వారి సమస్యలను పాలకులు, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. నాణ్యతలేని భోజనాలు అందజేస్తూ చేతులు దులుపుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చీపురుపల్లి అంబేద్కర్ గురుకులానికి ఆనుకొని ఏర్పాటుచేసిన బడ్డీలను తొలగించాలంటూ గతంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు కనీసం చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. గురుకులంలో చదువు కుంటున్న విద్యార్థినిలకు రక్షణ కల్పిస్తూ చర్యలు చేపట్టకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో పోరుబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సంజీవి, సూర్యనారాయణ, వర్రీ రమేష్, భీంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలి

## – టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి – మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు



**రామభద్రపురం, అక్టోబరు 23 .మేజర్ న్యూస్) :** మండలంలోని టీడీపీ కమిటీల్లో అవకాశం పొందిన కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో రాష్ట్రప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే జీఎస్టీ 2.0 వలన కలిగే లబ్ధిని కూడా ప్రచారం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలన్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, లిక్కర్మాఫియా నడిపి ప్రజా ధనాన్ని దోచుకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయ ఎకులు ఓర్వలేకపోతున్నారని వీటిని ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ కార్యకర్తలు బెల్లాన సత్యనారాయణ, తౌడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటికరణ పేరుతో దోపిడీ : మాజీ ఎంపీ బెల్లాన



**చీపురుపల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ పెద్దలు వైద్య కళాశాలలను ప్రైవేటికరణ పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుట్రలు, కుతంత్రాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసి ప్రైవేట్ వాళ్లకి కట్టబెట్టాలని తద్వారా సొమ్ము చేసుకోవాలని కూటమి నాయకులు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజలంతా అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని రామాంజనేయ కాలనీ, కొత్త అగ్రహారం తదితర ప్రాంతాల్లో వైసిపి నాయకులు పర్యటన జరిపి కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజాభిప్రాయాన్ని సహకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, పతివాడ రాజారావు, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, గిరడి రామదాసు, ముళ్ళ పైడిరాజు, గవిడి సురేష్, వార్డ్ మెంబర్ ఇప్పిలి కృష్ణ, మహంతి లక్ష్మి, బలగ రమేష్, మహంతి లక్ష్మణ, రెడ్డి జగదీష్, ముజకీర్, ఇప్పిలి తిరుమల, వెంకీ, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాడంగి వైసీపీ ఎంపీపీ, వైస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

**బాడంగి, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల రాజకీయ వాతావరణం వేడెక్కింది. మండల పరిషత్ అధ్యక్షురాలు భోగి గౌరీ మరియు వైస్ ఎంపీపీ బి. రమేష్ లపై టిడిపి ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం గతంలో దాఖలు చేశారు. ఈ అవిశ్వాస తీర్మానంపై నేడు (శుక్రవారం) సుమారుగా ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు చేతులెత్తి ఓటింగ్ ద్వారా తీర్మానం పై నిర్ణయం తీసుకోనున్నారు? అని సమాచారం స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ అవిశ్వాస తీర్మానం చర్చనీయాంశంగా మారింది.

## ఎస్.కోటలో డయాలసిస్ సెంటర్ మంజూరు చేసినందుకు ఆ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల



లక్క వరపు కోట అక్టోబర్ 23 మేజర్ న్యూస్) ఎస్.కోటలో సి ఎచ్ సి లో డయాలసిస్ సెంటర్ ని మంజూరు చేసినందుకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు వెలగపూడి సచివాలయంలోగురువారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు ఈ డయాలసిస్ కేంద్రం వలన కిడ్నీ వ్యాది గ్రాస్తులకు ఎంతో మేలు జరుగుతుంది అని డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లే శ్రమ తగ్గుతుందని లలిత కుమారి చరవాణి ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాగ కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్, సర్పంచ్ మాకేం సీతారాంపాత్రుడు నవీన్, సాగర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

– మన్యం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు – సర్పంచ్ అంబటి రాంబాబుతో కలిసి పరిసరాలు పరిశీలించిన డిపిఓ




**గరుగుబిల్లి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకో వాలని పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు వెల్లడించారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు)తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు గ్రామంలోని ఆయా వీధులలో పర్యటించి పరిసరాలను పరిశీలించడంతో పాటు పారిశుధ్యం మెరుగుకు సంబంధించి తగు సూచనలు సల హాలను అందజేశారు.అదే విధంగా గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు)తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు పరిశీలన చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకుంటూ మిగిలిన వారికి స్ఫూర్తిగా ఉండాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ బండిలో మాత్రమే వేయాలన్నారు. గ్రామ పంచాయతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలు ఆదాయమును సమకూర్చుకోవాలని డిపిఓ కొండలరావు తెలిపారు.

గ్రామాల్లో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేయాల్సి ఉందన్నారు. షాపుల యజమానులు విధిగా షాపుల ముందు డస్ట్ బిన్లను ఏర్పా టు చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుధ్యమును మెరుగుపరిచేందుకు చర్యలు చేపడు తున్నామని పేర్కొన్నారు.పక్కా కాలువల్లో కూడికలు తొలగించిన అనంతరం దోమల నివారణకు బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగుతుందన్నారు.రక్షిత మంచి నీటి పథకాలు, మంచినీటి బోరు బావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీ పంలోని పక్కా కాలువల్లోకి మళ్లించ డం జరుగుతుందన్నారు.ఈపరిశీల నలో మండల ఈఓపిఆర్డి ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు గాడి వెంకట నాయు డు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్‌తో ప్రజలకు ఇబ్బందులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆరోగ్యశ్రీ సేవలు గత నెల రోజులుగా నిలిపివేయడంతో అనారోగ్యంతో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలరమణారావు విమర్శించారు.ప్రజల సంక్షేమం కోసం గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలు ఎందుకు నిలిపివేసిందని ప్రశ్నించారు. గురువారం పాలకొండ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 24 నుండి ఓ.పి. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు బంద్ అవ్వడంతో జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందక ప్రజల ప్రాణాలుకు ముప్పు వాటిల్లుతోందని అన్నారు. అక్టోబర్ 10 నుండి ఆరోగ్యశ్రీ అన్ని ఎమర్జెన్సీ సేవలు బందు చేయడంతో కార్డియాలజీ, న్యూరాలజీ బ్రెయిన్ స్ట్రోక్ మరియు ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లాలో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేకపోవడం మరొకవైపున పేదలు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకోలేక వైద్యం అందక విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించే లోపే ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ వైద్యం కోసం ఇచ్చాపురం నుండి విశాఖపట్నం వెళ్లాలంటే 250 కిలోమీటర్లు ప్రయాణం చేయాలని అనారోగ్యంతో ఉన్న వ్యక్తి పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు.ఆరోగ్యశ్రీ సేవలు ద్వారా 3,200 జబ్బులకు రాష్ట్రంలో రోజుకు సుమారు 9000 ప్రీ ఆదరైజేషన్ ఉండేవని మన జిల్లాలో ఇప్పుడు ఆరోగ్యశ్రీ సేవలు అందకపోవడంతో పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యమందక తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ చరిత్రలోనే ఇన్ని రోజులు ఆరోగ్యశ్రీ సేవలు బందు అవ్వడం మొదటిసారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలు ధారాధత్తం చేసి మరొకవైపున వైద్య రంగానికి నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ కి 22,000 కోట్లు ఇచ్చిందని వైద్యానికి డబ్బులు ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

– కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర




**పాచిపెంట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ డిప్యూటీ సీఎం, సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పీడిక రాజన్న దొర అన్నారు. మండల కేంద్రం స్థానిక పార్వతీ పరమేశ్వర కళ్యాణ మండపంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కుటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. వైద్య కళాశాలలో ప్రైవేట్ పరం చేయాలనే కూటమి ప్రభుత్వం నిర్ణయం దుర్మార్గపు ఆలోచన అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య విద్యతోపాటు, వైద్య సేవలు దూరమవుతాయన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలన్నారు. గ్రామ గ్రామాన్ని తిరిగి ప్రజలను చైతన్యవంతులు చేయడమే కాకుండా సంతకాల సేకరణ చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి కమిటీలు సకాలంలో వేసి, కేంద్ర పార్టీ కార్యాల యానికి పంపించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% వైసీపీ అభ్యర్థులే గెలుపొందేలా కృషి చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బాధ్యత యుతంగా ప్రవర్తించాలని, విద్యార్థులకు జ్వరాలు వస్తే తమకేటి సంబంధం అని మంత్రి మాట్లాడడం పూర్తిగా బాధ్యతారహిత్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.ప్రమీల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, మండల పార్టీ సమన్వయకర్త పాచిపెంట వీరనాయుడు, మాజీ జడ్పిటిసిలు గొర్లె గణపతి రావు, సలాది అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కిర్ల రామకోటేశ్వరరావు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పాలకొండను జిల్లా చేయాలి : సాధన సమితి డిమాండ్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పాత రెవెన్యూ డివిజన్ను జిల్లాగా ప్రకటించాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో కలపాలని పాలకొండ జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు, ట్రెజరర్ సబ్బ నానాజీ డిమాండ్ చేశారు. గురువారం తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి సమక్షంలో వీరు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పాలకొండకు జిల్లాకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గతంలో పాలకొండ రెవెన్యూ డివిజన్ను మూడు ముక్కలు చేసి మూడు జిల్లాలలో కలపడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

# కోటి సంతకాల సేకరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరే కిస్తూ రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల సేకరణకు పాలకొండ పట్టణ అధ్యక్షులు వెలమల మన్మథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక నగర పంచయతీలో 11,12,13,18 వార్డుల పరిధిలో ఆ వార్డుల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు,బారీగా తరలి వచ్చి సంతకాలు చేసి జగనన్న నాయకత్వాన్ని మద్దతు తెలిపి పేద ప్రజల కోసం ఇటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న, వైఎస్ఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకున్నారు. మన్మథ రావు మాట్లాడుతూ జగనన్న నెలకొల్పిన మెడికల్ కాలేజీలు ఒక్కొకటి 50 ఎకరాల విస్తీర్ణంలో కడితే ,ఈ కూటమి ప్రభుత్వం 66 సంవత్సరాలు లీజుకి ఇచ్చి ప్రైవేటు పరం చేస్తే మన పేద ప్రజల, విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడుతుందని,సంక్షేమ పథకాలు అమలులో ఈ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి లేదని అన్నారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు,కడగల వెంకటరమణ,కిల్లారి మోహన్,కోడెం బాబీ,తూముల లక్ష్మణ,పల్లా భాను,భాసూరు కాంతా రావు,నీలపు శ్రీను,కో ఆప్షన్ సభ్యులు,కొండదాడి విజయకుమార్,దుంపల రమేష్ చిన్ని,టేకి రామకృష్ణ, గెద్ద చిన్నం నాయుడు, దాసరి నాగేశ్వరరావు, తుమ్మగుంట జగదీష్, గొన్నభక్తుల కృష్ణారావు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లమనాయుడు వలసలో పారిశుధ్య పనులు



**సీతానగరం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** మండలంలోని చెల్లమ నాయుడులో గ్రామ సర్పంచ్ వి పారమ్మ ఆధ్వరంలో గురువారం నాడు పారిశుధ్య పనులు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మురుగు నీరు తొలగింపు కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఇంటిముందు బకెట్లు డబ్బాల్లో ఉండే ని లువ నీళ్లులను తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టమని. రహదారి గుండా ఉన్న తప్పులు డొంకలు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జోష్ణన మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రిసంధ్యారాణిని కలిసిన ఎంపీపీ రామారావు

### మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరిన ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యా రాణిని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు కలిశారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవ కార్యక్రమముకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరైన నేపథ్యంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన అంశాలపై కొద్దిసేపు చర్చించారు. అదేవిధంగా మండలం అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ము మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఎంపీపీ రామారావు కోరారు.

## మణ్యం మెచ్చిన టెండూల్కర్

### మంత్రి సంధ్యా రాణి కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు



**సీతంపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** మణ్యం అందాలును చిత్రీకరించి మణ్యం జిల్లా స్థాయిలో మూడవ బహుమతి పొంది మణ్యం మెచ్చిన టెండూల్కర్‌గా గుర్తింపు పొందాడు. పెదరామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. తండ్రి కే.కాంతారావు ఉద్యానవన శాఖలో పనిచేస్తున్నారు. తల్లి సరస్వతి పాలిటిక్స్‌లో ఉన్నారు. జగత్ పల్లి వ్యూ పాయింట్, పులికొండ, మెట్టుగూడ, బెన్నరాయి, దారిమళ్ళి జలపాత దృశ్యాలు, ఆడలి వ్యూ పాయింట్ ను తన వీడియో కెమెరాలో బందించి ఔ రా అనిపించాడు. చిత్రీ కరించిన దృశ్యాలన్నీ సీతంపేట ఏజెన్సీ అందాలే. గురువారం మణ్యం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడ సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి,విప్ తోయక జగదీశ్వరి, జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నాడు. దీంతో సీతంపేట వాసులు టెండూల్కర్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

### మూడు గ్రామపంచాయతీలో ప్లానింగ్ ప్రాసెస్....



**సీతానగరం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** 2026-27వ ఆర్థిక సంవత్సరంనకు గాను పనులు గుర్తించుటకై గౌరవ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఉపాధి హామీ ఏపీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్లానింగ్ అంటిపేట, గుచ్చిమి, కే.సీతారాంపురం గ్రామ పంచాయతీలో ప్లానింగ్ ప్రాసెస్ మొదలుపెట్టడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్, సీజనల్ మ్యాపింగ్ చిత్రపటాలను మెట్లు . వేతనదారులతో పంచాయతీలలో వేయించటం, ఉపాధి హామీ పనులతో పాటు అన్ని కన్వర్జెన్స్ డిపార్ట్మెంట్ పనులు కూడా గుర్తించడం . సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, మెట్లు . వేతనదారులు సహకారంతో లేబర్ బడ్జెట్ కు కావలసిన అన్ని రకాల పనులను గుర్తించడం.నవంబర్ నెల 18వ తేదీ వరకు ఈ పనుల గుర్తింపు కొనసాగుతుంది అలాగే గ్రామసభ లు పెట్టి అన్ని పనులను తీర్మానించు కోవటం .గ్రామపంచాయతీ లలో తీర్మానాలు అయ్యాక నవంబర్ 30వ తేదీలోగా మండల పరిషత్ తీర్మానం తీసుకొని కలెక్టర్ సమీక్షకి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది సాంకేతిక సిబ్బంది . క్షేత్ర సాయి సహాయకులు పాటు గ్రామ పెద్దలు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా

### – వినతుల పరిష్కారానికి హామీ – ప్రజాదర్బార్లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ద్యేయంగా పని చేస్తుందన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు, భూసమస్యలు, ఉద్యోగ అవకాశాలు తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు





**గరుగుబిల్లి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హెూమములు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తది తర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్వి ఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించారు.అదే విధంగా ఈహెూమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.ఆలయ అర్చకులుచే శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహెూమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమము ను నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు.పూజా కార్యక్రమాల్లో పాలకొండ, వీరఘట్టం, పార్వతీపురం, విశాఖపట్టణం, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొ న్నారు.ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. గురువారం సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- పార్వతీపురంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ
- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపించాలి – ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలి







**పార్వతీపురం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు పార్వతీపురం కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి, మస్తాన్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107 108 జీవోలు తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టి యువగలం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల బస్సుజాత ముగిసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల లోకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, బందెల నాసర్ జీ రాష్ట్ర సహాయ కార్యదర్శిలు కుల్లాయిస్వామి, మస్తాన్ సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్విఎస్ కుమార్ నాయకులు, ఇవి నాయుడు, దుర్గారావు ఏఐవైఎఫ్ నాయకులు కిరణ్, గోపి నాయుడు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాష్ జన్మదినవేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర





పార్వతీపురం, మేజర్ న్యూస్ : ప్రముఖ నటుడు డార్లింగ్ ప్రభాష్ జన్మదిన వేడుకలు పార్వతీపురంలో ఘనంగా జరిగాయి. పట్టణ ప్రభాష్ అభిమాన సంఘం నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అభిమానుల సమక్షంలో భారీ కేకు కత్తిరించిన ఎమ్మెల్యే అందరికీ ఆప్యాయంగా తినిపించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

## రబి డ్రై సోయింగ్ విత్తనాల తయారీ



పాచిపెంట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ : రబి సీజన్లో విత్తనాలకు గుళికలు తయారుచేసి నాటుకున్నట్లయితే వర్షం లేకపోయినా సరే విత్తనం నేలలో పాడవకుండా ఉండి వర్షం పడిన వెంటనే తగినంత తేమ నేలలో చేరినప్పుడు మొలకెత్తి మంచి దిగుబడినివ్వాలనే ఉద్దేశంతో డ్రై షోయింగ్ కోసం ఆకుకూరలు కూరగాయలు పప్పు దినుసులు చిరుధాన్యాలతో కలిసిన 15 రకాల విత్తనాలను తయారు చేయడం జరిగింది. ఈ విత్తనాలకు గుళికలను తయారు చేసి ప్రధాన పంటలో అంతర పంటలుగా కంచె పంటలుగా ఎర పంటలుగా వేసుకుంటే ప్రధాన పంటలో కలుపు రాకుండా ఉండడమే కాకుండా అదనకు ఆదాయాన్ని ఇస్తుందని అన్నారు. కలుపంటలు నేలలో ఉండడం వలన అనేక రకాలైన సూక్ష్మజీవులు వృద్ధి చెంది పంటకు కావలసిన పలు పోషకాలను అందించడం వలన ఆరోగ్యవంతమైన పంట తిరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. పాంచాలి రైతు సేవా కేంద్రంలో 15 రకాల విత్తనాలను రబి సీజన్లో డ్రై సోయింగ్ కోసం తయారు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ డ్రై షోయింగ్ విత్తనాలకు గుళిక వెయ్యటం వలన ఎలాంటి చీడపీడలో ఆశించవని విత్తనాలను నాటు కోవడం వలన సమయం ఆదా అవుతుందని తెలిపారు. పలు రకాల విత్తనాలు ఒకే నేలపై ఉండడం వలన మిత్ర పురుగులు బాగా వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహనకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**- ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**



గరుగుబిల్లి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.గ్రామ పంచాయతీల్లో ఎటువంటి వ్యాధు లు ప్రబలకుండా ఉండేలా పూర్తి స్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చేపడుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.అదే విధంగా గ్రామ పంచాయతీల్లో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి సంబం ధించిన వివరాలను ఎప్పటికప్పుడు మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయముకు తెలియజేయాల్సి ఉంద ని తెలియజేశారు.పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు, మంచినీటి బోరు బావులు అదేవిధంగా రక్షిత మంచినీటి పథకం పరిసరాల్లో మురుగునీరు ఉండ కుండా ఉండేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి సూచించారు.

# గాదెలవలస గ్రామంలో రచ్చబండ కార్యక్రమం

**- కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



సీతానగరం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బొన్నాడ తిరుపతిరావు ఆధ్వర్యంలో పార్వతీపురం నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు 10వ రోజున కార్యక్రమంలో భాగంగా మండలం గాదెలవలస పంచాయతీలో గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకులు, ప్రజలు సమక్షంలో రచ్చబండ కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరికీ ప్రభుత్వ వైద్యం, విద్యను అందుబాటులోకి తీసుకురావాలని గత వైసిపి ప్రభుత్వంలో కొత్తగా చేపట్టిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలను ఈ కూటమి ప్రభుత్వం నేడు ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వం ఆధీనంలోనే నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తద్వారా పేద వర్గాలకు ఉన్నత విద్యను అందివ్వడంతో పాటు ఉచిత వైద్యాన్ని కూడా అందించినట్లు అవుతుందని ఆ ఉద్దేశంతోనే గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టడమే కాకుండా అందులో ఇప్పటికే 5 వైద్య కళాశాలలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కూడా జరిగిందనీ ఐతే మిగతావి ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రైవేటుపరం చేయడానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతు తన అనుయాయులకు కట్టబెట్టి పెద్ద మొత్తంలో అవినీతికి తలుపులు తెరుస్తుంది అని అది ఎంతవరకు రాష్ట్ర ప్రజలు హర్షించరని అందుకు వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది అని రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియచేస్తూ వారి వద్దనుంచి సంతకాలు సేకరణ కోరుతూ మద్దతు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలను తీవ్రంగా వంచిస్తూ మోసపూరిత హామీలతో ప్రజలను వంచించడమే కాకుండా నేడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా దుర్మార్గ మైనబాలోచన అని, ఈ తప్పుడు నిర్ణయం తప్పక వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరుపున వైసిపి అధినాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు ఇవ్వడం జరిగింది అని అందులో భాగంగానే పార్వతీపురం నియోజకవర్గంలో ఈ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టి మీ మద్దతు కోరుతూ మీకు అండగా నిలవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, జడ్పిటిసి మామిడి బాబ్జీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పోల నరహరి, వివిధ గ్రామాల సర్పంచ్లు మర్రాపు ధనుంజయ్, యాళ్ళ వెంకటనాయుడు, నమ్మి దుర్గా, రాష్ట్ర, జిల్లా పార్టీ ప్రతినిధులు బి శంకరరావు, బొన్నాడ శివకుమార్, సీనియర్ నాయకులు యాళ్ళ అప్పల నాయుడు, యాళ్ళ దామోదరరావు, యాళ్ళ పారి నాయుడు, యాళ్ళ రాధాకృష్ణ, ముని మన్మధరావు, ఏ గోపాల్, రెడ్డి వెంకటరావు, మండల త్రినాథ, గర్భాపు మోహన్రావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు గ్రామ పంచాయతీ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తోటపల్లి పాత,కొత్త ఈవోలకు ఘన సన్మానం

**- ఈవో సూర్య నారాయణకు సన్మానించిన డాక్టర్ పారినాయుడు - నూతన ఈవో శ్రీనివాస్‌కు ఘన సన్మానం**

**- ఆలియా అభివృద్ధిని కృషి... టీటీడీ ఎస్టి వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు**



గరుగుబిల్లి,అక్టోబర్ 23, మేజర్ న్యూస్ : తోటపల్లిలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం, ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ది చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇంతవరకు పనిచేసిన కార్యనిర్వహణ అధికారితో పాటు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యనిర్వహణాధికారికి గురువారం ఆలయ ప్రాంగణంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, మరియు సభ్యులు ఘనంగా సన్మానించారు.తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా ఇంతవరకు పనిచేసిన వి.వి. సూర్యనారాయణ బదిలీపై వెళ్లిన నేపథ్యంలో శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా పని చేస్తున్న బండ్లమూడి శ్రీనివాస్‌కు తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు బదిలీపై వెళ్లిన కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణకు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారి నాయుడు, సభ్యులు మార్కొండ వాసుదేవరావు, మార్కొండ పకీరు నాయుడు, తామాడ దుర్గారావు, సంబంగి సత్యనారాయణ తదితరు లు శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు.అదేవిధంగా తోటపల్లి దేవ స్థానం నూతన కార్య నిర్వాహణా ధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండ్లమూడి శ్రీనివాస్‌కు టిటిడి ఎస్టి ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు,సభ్యులు మార్కొండ వాసుదేవరావు, మార్కొండ పకీరు నాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాం క్షలు తెలియజేశారు. అదేవిధంగా నూతన ఈవో శ్రీనివాస్‌కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను రప్పించేందుకు ముమ్మర చర్యలు : కలెక్టర్



విజయనగరం, మేజర్ న్యూస్ : బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన విజయనగరం జిల్లాకు చెందిన ఎనిమిది మంది మత్స్యకారులను స్వదేశానికి క్షేమంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు వేగవంతం చేసిందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లి పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర సరిహద్దులోకి ప్రవేశించిన ఈ మత్స్యకారుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై, కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తోందని కలెక్టర్ చెప్పారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీలోని ఏపీ భవన్ ద్వారా అధికారిక చర్చలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విదేశాంగ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ బి.శ్యామ్‌ను సంప్రదించి కేసు పురోగతిని తెలుసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, బంగ్లాదేశ్‌లో మత్స్యకారులపై చార్జ్‌షీట్ దాఖలయిందని, అయితే ఢాకాలోని భారత హైకమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయబృందం వారిని రక్షించేందుకు అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తోందని వివరించారు.

సూర్య


# ఎలమంచిలి రైల్వేటేషన్లో ప్రయాణికులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి రైల్వేస్టేషన్ కి సీనియర్ డివిజినల్ మేనేజర్ నరేంద్ర వర్మ విజయవాడ నుండి రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో యలమంచిలి రైల్వేస్టేషన్ కన్సుల్టెటివ్ మెంబెర్ అగ్గాల హనుమంత రావు, మాజీ సైనికుడు నక్క శివశంకర్, పాల్గొని ఎలమంచిలి రైల్వేస్టేషన్ కి కేంద్రం నిధులు కేటాయించి పనులు నడుస్తున్నాయని కానీ రత్నచల్ ఎక్సప్రెస్, ప్రశాంతి ఎక్కస్ప్రెస్ కి హాల్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అలాగే వాటర్ ఫెసలిటేషన్, టాయిలెట్స్, జనరల్ వెయిటింగ్ హాల్, ఆర్ పి ఎఫ్ చెక్ పోస్ట్, రిజర్వేషన్ కౌంటర్ విశాలాంగా ఉండేటట్టు చూడడం లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, రూరల్ లో ఉండే సైనికులు చాలా మంది ఈ స్టేషన్ నుండి భారతదేశం లో వివిధ ప్రదేశాలకి వెళ్తు వస్తూ ఉంటారు వారికి కన్వినంట్ గా ట్వాయిన్స్ హాల్ట్ ఇవ్వాలని, అలాగే అచ్యుతఃపురం ఎస్ ఈ జెడ్, రాంబిల్లి నావెల్ బేస్ లాంటి పెద్ద పెద్ద గెవర్నమెంట్ సెక్టార్,



ప్రైవేట్ సెక్టార్ జనం వెళ్తున్న వస్తు ఉండడం వలన మెయిన్ ట్రైన్స్ హాల్ట్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్, మిగిలిన మెంబెర్స్ పిట్టా దాసుబాబు, వేగి నాయుడు, జయంత్, జగనధ మాస్టర్, మిగిలిన ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు

**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ వనరులు, గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులును మరియు అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్రని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నియోజవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.



# చోడమంబిక అమ్మవారు ఆలయం వద్ద స్వామీలకు భవానిలకు నిత్య అన్నసంతర్పణ కార్యక్రమం

### - రోజురోజుకు పెరుగుతున్న స్వామిల సంఖ్య

**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో చోడపల్లి గ్రామంలో వెలిసియున్న చూడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా నాలుగో సంవత్సరం ప్రారంభం చేశారు మాలధారణం చేసిన అయ్యప్ప భవాని లకు అన్న సమారాధన కార్యక్రమం ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమైంది మొదటి రోజు అన్న సమారాధన కార్యక్రమానికి స్వామీలు భావానీలు సుమారుగా 300 మంది పాల్గొన్నారు ఈ రెండు రోజుల్లో 500 నుంచి 600 మంది స్వాములు భవానీలు వెంకటేశ్వర స్వాములు మాలధారం చేసిన అందరూ ఈ యొక్క ప్రసాదం స్వీకరించడానికి వస్తున్నారని పీఠం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ కాకి నూకరాజు ఒడిసిల సన్యాసినాయుడు గెద్దాడ నూకరాజు లావేటి లీల మోహన్రావు పట్నాల భీమేశ్వరరావు కాకి అవతారం గెద్దాడ నూకరాజు పట్నాల కృష్ణ కాకి శంకర్రావు రంగాల చోడి నాయుడు పీఠం స్వామీలు తదితరులు పాల్గొన్నారు



# మేడివాడలో హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి చర్యలు



**రావికమతం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడలో ప్రతి ఇంటికి హై స్పీడ్ ఇంటర్నెట్ అమర్చుకునేందుకు డిజిటల్ యాక్సెస్ కమిటీ కృషి చేయాలని బిఎస్ఎన్ఎల్ డిఇ కె ఉమామహేంద్ర కోరారు. మేడివాడ పంచాయతీ కార్యాలయంలో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అధికారులు కౌశల్ రామ్, రవిశంకర్ లు మేడివాడ డిజిటల్ యాక్సిస్ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన గ్రామీణ ప్రాంతాల్లో హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు అన్ని ఇళ్లకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారన్నారు మేడివాడ గ్రామం దీనికోసం ఎంపికైందని చెప్పారు.. ఈ మేరకు తాము కనెక్షన్ లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కనెక్షన్ వలన ఉపయోగలపై గ్రామస్తులకు కమిటీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లీల వెంకట నాగరత్నం సూపర్ సర్పంచ్ నరసింహా మూర్తి, సభ్యులు హరిప్రసాద్ కృష్ణ పరమాత్మ, పంచాయతీ కార్యదర్శి దాలి నాయుడు పాల్గొన్నారు

# (ఎం వి ఆర్)కు ఆహ్వాన పత్రికను అందించిన

### : రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** నిత్యం శివపూజ చేయడం వలన అందరికీ శుభాలు కలుగుతాయని ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్ ) అన్నారు. కార్తీక మాసపు మహోత్సవపు కార్యక్రమాలలో భాగంగా గురువారం పట్టణంలోని నరసింగరావుపేటలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయంనకు, పట్టణంలోని శారదా నది ఒడ్డున వేంచిసి ఉన్న ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానపు కమిటీ సభ్యులు ఆహ్వానపు పత్రికను ఎం వి ఆర్ కు అందించారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ,శివభగవాన్ కు ఎంతో ప్రీతి కరమైన మాసం కార్తీక మాసమన్నారు. కార్తీక శోభను సంతరిస్తూ, అక్కడికి వచ్చే భక్తులకు ప్రతీ రోజు కమిటీ వారు నిర్వహిస్తున్న సేవలు అద్భుతం అని అన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతిన కుండా ఈ విధంగానే ముందుకు సాగాలని ఎం వి ఆర్ కమిటీ సభ్యులకు సూచించారు.మహిళలు అధికంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని, స్వామి వారి దర్శనం ఆయ్యేటట్లు చూడాలన్నారు. ఈ మాసంలో కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అడ్లబోయిన నారాయణరావు, కార్యదర్శి బుద్ధ భగవాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పలకా కాసులు,సహాయ కార్యదర్శి కంచి రామారావు, డైరెక్టర్లు పల్లా శ్రీను, సతీష్ లతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పేరుకు పోయిన చెత్త తరలింపు



**రావికమతం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నాలుగు రోజులుగా వీధుల్లో పేరుకుపోయిన చెత్తను గురువారం సాయంత్రం స్మశాన వాటిక వద్ద ఖాళీ స్థలానికి తరలించారు. మండల కేంద్రానికి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలం లేక వీధుల్లో తుడుస్తున్న చెత్తను ఎస్సీ కాలనీ, స్మశాన వాటిక వద్ద గత కొంత కాలంగా పోస్తున్నారు .ఈ ప్రాంతాలలో చెత్త పోయడంపై నిరసనలు వ్యక్తం కావడంతో గ్రామంలో సేకరించిన చెత్తను తరలించేందుకు స్థలం లేక సోమవారం నుంచి పారిశుధ్యపనులు సిబ్బంది నిలిపివేశారు. గత నాలుగు రోజులుగా వర్షాలుకు ఈ చెత్త కుళ్ళి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. దీనివల్ల అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున తక్షణం గ్రామంలోని పేరుకుపోయిన చెత్తను తరలించాలని డిపిఓ సందీప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎండిఓ మహేష్ డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి పోగులుగా ఉన్న చెత్తను తాత్కాలికంగా స్మశాన వాటిక వద్ద ఖాళీ స్థలంలోనికి తరలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ కు శాశ్వత స్థలం కేటాయించాలని సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి తాసిల్దార్ అంబేద్కర్ ను కోరారు. ఈ మేరకు గుడివాడ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 339లో ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయించేందుకు సాధ్య అసాధ్యాలను పరిశీలించారు. ఈ స్థలం కేటాయించేందుకు పంచాయతీ తీర్మానం, సబ్ డివిజన్ తదితర పనులు చేయాల్సిందని దీనికి కొంత సమయం పడుతుందని తాసిల్దార్ తెలిపారు.

# వాతావరణ మార్పులతో ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - కోరుకొండ పి హెచ్ సి. ఎంపీహెచ్ఈఓ కన్నబాబు, హెల్త్ సూపర్వైజర్ అమ్మాజీ

**చింతపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** వాతావరణ మార్పు లతో ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపీహెచ్ఈఓ) ఆర్ కన్నబాబు, హెల్త్ సూపర్వైజర్ కే. అమ్మాజీ అన్నారు. బలపం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎస్ రాజుబాబు, ఆశ్రమ వసతి గృహ అధికారి కే చిట్టిబాబు ల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎంపీహెచ్ఈఓ ఆర్ కన్నబాబు, హెల్త్ సూపర్వైజర్ కే అమ్మాజీ లు తమ సిబ్బందితో కలసి వచ్చి ఆశ్రమ పాఠశాలలోని 77 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ప్రస్తుతం మారు తున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మెలగాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, అదే క్రమంలో వేడి పదా ర్థాలను మాత్రమే భుజించాలని సూచించారు. ఆరోగ్య రీత్యా ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకు డు కే.వీర్రాజు, వైద్య సిబ్బంది జి.సోములమ్మ, ఎస్ దేవు దమ్మ, సి.హెచ్.మంగ రాణి, ఆశా కార్యకర్తలు బి సావిత్రి , ఆశ్రమ వసతి గృహ పాఠశాల ఉపా ధ్యాయులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





# వైసీపీ కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన



**దేవరాపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. మండలంలోని వేచలం గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు అధ్యక్షతన ప్రజలందరితో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరణ చేస్తే పేద ప్రజల పిల్లలకు నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకొస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజా వైద్యంతో మంచి పేరు వస్తుందనే భయంతో చంద్రబాబు నాయుడు ఆ 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు మొదటిగా సంతకాలు చేసి ప్రతీ ఇంటికి మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ గూర్చి వివరించి సంతకాలు సేకరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి, జడ్పిటిసి కర్రి సత్యం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, ప్రధాన కార్యదర్శి వేచలపు చిన్నం నాయుడు, సీనియర్ నాయకులు వేచలపు కృష్ణ, కర్రి కొండబాబు, బత్తి నాయుడు, బోడబల్ల లక్షణ్ రావు వేచలపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా పరిశ్రమల యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ ను సత్కరించిన ఎం.వి.ఆర్



**అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** కష్టాన్ని నమ్ముకొని ముందుకు వెళ్తే ప్రతీ ఒక్కరూ అనుకున్నది సాధిస్తారని ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి చెందిన ఎం ఎస్ ఎన్ ప్రసాద్ ఇటీవల జరిగిన ఫార్మాసిటీ యూనియన్ ఎలక్షన్స్ లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శుభ సందర్భంగా గురువారం తన ప్రధాన కార్యాలయంలో ప్రసాద్ కు ఎం వి ఆర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో దీనిలో భాగంగా ప్రసాద్ కు శాలువా కప్పి అభినందించారు. ఇలాగే ముందుకు వెళ్తూ ఉన్నత స్థానంలో ఉండాలని ప్రసాద్ కు సూచించారు. అందరితో మంచిగా ఉంటూ, యూనియన్ సభ్యుల కష్టసుఖాల్లో పాలుపంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిఎఫ్ క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

– విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది



**దేవరాపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఇటీవల మండల స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో తెనుగుపూడి బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు ప్రతిభ సాధించారు. ఈనెల 17 18 తేదీల్లో రెండు రోజులు పాటు దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గురుకుల విద్యార్థులు అండర్ 14 17 విభాగాలలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో ఖో ఖో, యోగా, వాలీబాల్, చెస్ లలో విన్నర్ గా, కబడ్డీలో రన్నర్ గా నిలిచారు. అథ్లెటిక్స్ 200 మీటర్ల పరుగు పందెంలో జి. జస్వంత్ ప్రథమ స్థానంలోనూ, సిహెచ్ అశోక్ ద్వితీయ స్థానంలోనూ, 400 మీటర్ల పరుగు పందెంలో సిహెచ్ అశోక్ ప్రథమ స్థానం, జి జస్వంత్ తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే వివిధ విభాగాలలో ప్రతిభ సాధించారు. అందరి 17 బాలుర విభాగంలో ఖో ఖో, యోగ, చెస్ హాలో విన్నర్స్ గా, వాలీబాల్ లో రన్నర్స్ గా నిలిచారు. ఆర్ తరుణ్ 1500, 800మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులు అందరూ అనకాపల్లి లో జరిగే డివిజనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ ఆర్డర్ పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఎస్ విక్టర్ పాల్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ ఉమా, ఉషారాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను, సర్ఫ్ ఇది ఇచ్చినటువంటి పిడి వి ఉమామహేశ్వరరావు, పిఈటి జి. తరుణేశ్వరరావు లను విశాఖపట్నం జిల్లా డిసీఓ జి. గ్రేస్, ప్రిన్సిపాల్ విక్టర్ పాల్ తో పాటు, మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ ఉమా, ఉషారాణి, స్కూల్ కమిటీ చైర్మన్ మూర్తి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# వెదురువాడ పంచాయతీలో రోడ్డు విస్తరణ పై గ్రామసభ



**అచ్చుతాపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో వెదురువాడ గ్రామపంచాయతీలో రోడ్డు విస్తరణ పై స్థానిక తహసిల్దార్ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ మాట్లాడుతూ వెదురువాడ రోడ్ నెంబర్ వన్ వెంకటాపురం గురు ధర్మవరం వెదురువాడ మీదగా మాటూరు రోడ్డు వచ్చే వంద అడుగులు రోడ్డున విజయానికి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు రోడ్డు బాధ్యతలకు టిడిఆర్ బాండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్వే మాధవ్ శశి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందించిన రామ్కీ



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన మొదటి రోజు నుంచి కష్టకాలంలో కార్యకర్తకు అండగా నిలబడాలని ఉద్దేశంతో పార్టీ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన తరుణంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనలు మేరకు అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, రేబాక గ్రామం, ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీల కార్యకర్త గోగడ శ్రీను కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాద బీమా 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కీ. ప్రమాద బీమా చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు మా కుటుంబ సభ్యులు లేని లోటు, కుటుంబ సభ్యుడిగా మరియు కుటుంబాలకు అండగా కొణిదల పవన్ కళ్యాణ్ తీరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

: సర్పంచ్ సునీత



**డుంబ్రిగుడ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల నిర్మూలన పై ప్రతి ఒక్కరి పై బాధ్యత ఉందని సర్పంచ్ సునీత చెప్పారు. మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలపై పూర్తి బాధ్యత కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలు అందరూ చదువు మధ్యలో మానేయకుండా విద్యను పూర్తిగా అభ్యసించాలన్నారు. తద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగడానికి అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలో బాలబాలికలు మధ్యలోనే చదువు మానేయడం వల్ల బాల్యవివాహాలు చేసుకోవడం, యవ్వన వయస్సులోనే పిల్లల్ని కనడం, బాల కార్మికులుగా మారడం, మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం వంటి జరుగుతున్నాయన్నారు. వీటన్నింటినీ అరికట్టాలంటే గ్రామస్థాయిలో ప్రజలు అవగాహన ఖచ్చితంగా కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా పోలీస్, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి పోటీలకు ఎంపికైన మండల విద్యార్థినిలు

**రావికమతం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ పాఠశాల చెందిన విద్యార్థినిలు జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు. నర్సీపట్నంలో గురువారం జరిగిన డివిజన స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో కొత్తకోట హై స్కూల్ కి చెందిన జి అఖిలాండేశ్వరి అండర్ 17 షార్ట్ పుట్ పోటీలకు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే అండర్ 14 డిస్క్ త్రో పోటీలకు పి హిమశ్రీ, అండర్ 17 డిస్క్ త్రో విభాగంలో అనురాధ, అఖిలాండేశ్వరిలు మేడివాడ ఐస్క్రీం చెందిన ఎం భాగ్యశ్రీ 100 మీటర్లు పరుగుపందెంలోనూ, దొండపూడి హై స్కూల్ కి చెందిన కే కీర్తన అండ్ 14 షర్ట్ పుట్,, అండర్ 17 విభాగంలో కే సోనియా డిస్క్ త్రో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. జిల్లాస్థాయి ఎంపికైన విద్యార్థినిలను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమం

– మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



వి మాడుగుల, మేజర్‌న్యూస్: మండలం కింతలి వల్లాపురం గ్రామంలో గురువారం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు గత వైఎస్ఆర్ ప్రభుత్వం మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారని వాటిలో ఐదు కాలేజీలు పూర్తి అయ్యాయని ఇంకా 12 కాలేజీలు పూర్తి కాలేదని ఆయన అన్నారు చేసిన 17 మెడికల్ కాలేజీలు ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటినిప్రైవేటీకరణ చేయాలని ఆలోచన ఉందని వీటిని ఆపడానికి కోటి సంతకాలు స్వీకరించి గవర్నర్ పంపి ప్రైవేటీకరణ చేయకుండా మన గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు ద్వారా స్వీకరించి సంతకాలను గవర్నర్ కు అందజేస్తామని ఆయన అన్నారు ప్రైవేటీకరణ జరగకుండా ఆపేబాధ్యత మనందరిపై ఉన్నాదనిఆయన అన్నారు కావున సంతకాలు త్వరగా స్వీకరించి మన గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందజేయాలని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చి సుమారుగా 17 నెలలు పూర్తి అవుతున్న నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు ఇవ్వలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గ పరిశీలిక లు పైలా శ్రీనివాసరావు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం జెడ్పిటిసి కిమిడి రమణమ్మ వైఎస్ఆర్పి మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు టౌన్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు వైస్ ఎంపీ పీ శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు కింతలి వల్లాపురం గ్రామ సర్పంచ్ రాంబాబు మండల వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ బన్నీ కళ్యాణ్ జాలంపల్లి సర్పంచ్ ఎల్ పొన్నవోలు సర్పంచ్ చిన్ని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ ఐ టి ఐ లో మెగా జాబ్ మేళా



అరకులోయ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ ఐ టి ఐ)లో ఈ నెల 24వ తేదీ శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీ ఎస్ ఎస్ డిసి)అధికారిణి డాక్టర్ పి.రోహిణి తెలిపారు. పాడేరులో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజతో కలిసి ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారిణి మెగా జాబ్ మేళా పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి డాక్టర్ పి.రోహిణి విలేకరులతో మాట్లాడుతూ 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. అపోలో,ఫార్మసీ,నవత రోడ్ ట్రాన్స్పోర్ట్,కేర్ ఫర్ యు,మీ షో తదితర ప్రముఖ కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నట్టు ఆమె చెప్పారు.ఇంటర్మీడియట్, డిప్లమా,డిగ్రీ,బిటెక్ ఆపై చదువులు చదివిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొని అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్నారు.మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు పదివేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు వేతనం లభిస్తుందని ఆమె తెలిపారు.ఈ మేరకు ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, పాస్ ఫోటోలతో మేళాలో హాజరు కావాలన్నారు.జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోగోరే అభ్యర్థులు 9177517373,7569923256 నంబర్లకు సంప్రదించవచ్చని డాక్టర్ పి.రోహిణి తెలిపారు.

## ఆసుపత్రి పారిశుధ్య కార్మికులతో చర్చలు ప్రారంభం



అరకులోయ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టిన స్థానిక ఏరియా ఆసుపత్రి పారిశుధ్య కార్మికులతో చర్చలు ప్రారంభమయ్యాయి. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్ తో సమ్మెకు దిగిన కార్మికులు, అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.రాము,అల్లూరి జిల్లా ఇంచార్జ్ కాంట్రాక్టర్ జయరాం గురువారం చర్చలు మొదలుపెట్టారు.ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా సమ్మె శిబిరం వద్ద చర్చించారు.కార్మికుల డిమాండ్లలో కొన్నింటిని పరిష్కరించేందుకు కాంట్రాక్టర్ తొలిరోజు చర్చలో అంగీకరించారు.మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకు కాంట్రాక్టర్ ముందుకు వచ్చి ఆమోదం తెలిపితే సమ్మె విరమించుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని కార్మికులు ప్రకటించారు. ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు,సిఐటియు నేతలతో జరుపుతున్న చర్చలు సఫలమైతే సమ్మె విరమించి శుక్రవారం నుంచి విధుల్లోకి చేరుతామని కార్మికులు చెబుతున్నారు.సమ్మె విరమణకు ముందు సమస్యలు పరిష్కరిస్తామని కాంట్రాక్టర్ లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత్యంతరం లేని పరిస్థితుల్లోనే సమ్మె బాట పట్టడం జరిగిందన్నారు. పారిశుధ్య కార్మికులకు ఇచ్చే వేతనాలలో కోత విధిస్తున్నారని,2024 అక్టోబర్ లో పెరిగిన ధరల ప్రకారం కార్మికులకు 18,600 రూపాయల వంతున వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.రోజు ఏ పని చేయాలో నిర్దిష్టమైన క్యాలెండర్ లేదని, దీంతో కార్మికులకు పని భారం పెరుగుతోందని ఆయన చెప్పారు.పారిశుధ్య కార్మికుల సమ్మెతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. రాము తెలిపారు.రోగులను దృష్టిలో పెట్టుకుని కార్మికులు సమ్మె విరమించి వెంటనే విధుల్లోకి చేరాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు,ఆసుపత్రి పారిశుధ్య కార్మిక సంక్షేమ సంఘం నాయకులు రఘు, బాలన్న,ద్రౌపతి,మోహన్ పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ ప్రత్యేక కట్టడముల విభాగం ఈఈ గా గోవిందరావు



శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: కార్యనిర్వాహక ఇంజనీర్ గా పదోన్నతి పొందిన బొంగు గోవిందరావు మడ్డువలస ప్రత్యేక కట్టడముల విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా ఈఈ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యనిర్వాహక ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన గోవిందరావు కు ప్రత్యేక కట్టడమల విభాగం ఇంజనీరింగ్ సిబ్బంది, వివిధ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది అభినందించారు.

## భారీ వర్షానికి రోడ్డుపై నిలిచిన వరద నీరు స్తంభించిన వాహనాలు

అనంతగిరి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం బి సుపురం గ్రామసమీపంలో గల అరకు విశాఖ ప్రధాన రహదారిలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద నీరు రోడ్డుపైకిరావడంతో.కిలోమీటర్ వాహనాలు నిలిచి పోయాయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిత్యం టూరిస్టులు ప్రయాణికులతో రద్దీగా ఉండే రహదారిపై నీరు నిలవ లేకుండా పరిష్కార మార్గం చూపాలని పై అధికారులకు ప్రయాణికులు కోరుచున్నారు.

## శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి



చింతపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: మన్య ప్రాంతంలో జరుగు శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని విజయ వంతం చేయాలని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య లు అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాల యం వద్ద ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నాయకులు, టిడిపి నాయకులతో కలిసి వారు గోడ ప్రతులను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న పాడేరులో, నవంబరు ఒకటిన చింతపల్లి మండలం గొంది పాకల గ్రామంలోని నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణ మహోత్స వాలను ఘనంగా నిర్వహిస్తు న్నా మన్నారు. ఆ రోజు ఉదయం నుంచి హరికథ, అన్న మయ్య కీర్తనల అనంతరం శ్రీనివాస కళ్యాణోత్సవం ఉంటుందని వారు తెలిపారు. అధిక సంఖ్య లో భక్తులు హాజరు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ లు గోపినాయక శారద, సాగిన వెంగళ రావు, పీఏసీఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రొబ్బా హుశ్వంత్, డైరెక్టర్ చెన్నకేశవ నాయు డు, గొందిపాకలు సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఎంపీటీసీలు చిందాడ జయలక్ష్మి, గెమ్మెల సోనీ, తాంబేలి మోహన్ రావు, జర్త రూతు, వైకాపా సీనియర్ నాయకుడు వనగల బెన్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి హుధూద్ కాలనీ సమస్యలు



అరకులోయ, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: మండలంలోని మాదల పంచాయతీకి చెందిన దోమల జోరు హుదూద్ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళనున్నట్టు స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) ఎ.లవరాజు తెలిపారు. మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న నందివలస గ్రామ సమీపంలోని దోమలజోరు హుదూద్ కాలనీని ఎంపీడీవో గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ.లవ రాజు విలేకరులతో మాట్లాడుతూ హుదూద్ తుఫానులో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో వీధిన పడ్డ ఆదిమ జాతి గిరిజనులకు నిర్మించిన గృహాలు అసంపూర్తి నిర్మాణాలతో దర్శనమిస్తున్నాయన్నారు. గృహ నిర్మాణాలు పూర్తి కాకపోయినప్పటికీ గూడు లేని ఆదిమ జాతి గిరిజనులు భార్యాబిడ్డలతో గత్యంతరం లేక తప్పనిసరి పరిస్థితుల్లో తలదాచుకుంటున్నట్టు గుర్తించామని ఆయన చెప్పారు.2014వ సంవత్సరంలో ప్రకృతి విలయతాండవం చేసి కొంతమంది ఆదిమ జాతి గిరిజనులను పొట్టన పెట్టుకుందని,ఆ తుఫాను దాటికి నివాస గృహాలు,పంట గింజలు, సాగుభూములన్నీ సర్వ నాశనం కాగా,కుటుంబ సభ్యులు మా నుంచి దూరమయ్యారని ఆదిమ జాతి గిరిజనులు ఆవేదనతో వివరించినట్టు ఆయన తెలిపారు.దోమలజోరు కాలనీ ని సందర్శించి స్వయంగా సమస్యలను గుర్తించిన తాము దోమలజోరు,రక్తకండి తదితర గ్రామాల ఆదిమ జాతి గిరిజనులకు నిర్మించిన కాలనీ సమస్యలపై నివేదిక రూపొందించి అధికారులకు సమర్పిస్తామని ఎంపీడీవో ఎ. లవరాజు చెప్పారు.ఈ పర్యటనలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**: ఎఐవైఎఫ్ పిలుపు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** నవంబర్ 14 బాలల సంఘం రాష్ట్ర సమ్మేళనం ను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య AIYF రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్ కోరారు. బాలల సంఘం రాష్ట్ర సమ్మేళనం జయప్రదం చేయాలని శ్రీకాకుళం క్రాంతిభవన్ లో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ రోజుకు పెరుగుతుందని బాలలు విద్యకు దూరమై బాలకార్మికులుగా మిగిలిపోతున్నారని చట్టాలు ఉన్నా పేరుకే తప్ప బాలకార్మికుల నియంత్రణ జరగలేదని బాల్య వివాహాలు జరుగుతున్న నియంత్రణ కొరవైందని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ లు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలలు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును దూరం చేసుకుంటున్న నేపథ్యంలో రాష్ట్ర యువజన సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటి బాలలు మత్తు



పదార్థాలకు, సోషల్ మీడియా కు ఫోన్ లకు బానిసలుగా మారుతున్న తరుణంలో అఖిల భారత యువజన సమాఖ్య AIYF, బాలల సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర బాలల సమ్మేళనం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గిరిబాబు, సురేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా పద్మావతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే

**నరసన్నపేట, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ ద్వారా మాత్రమే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని , ఈ దశలోనే లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని నర్సన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను




విజ్ఞానం పొందడానికి వాడాలని అది మన సమయాన్ని వృథా చేయకుండా చూసుకోవాలని అన్నారు. పద్మావతి విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. నేర్చుకున్న జ్ఞానం పది మందికీ ఉపయోగపడుతూ సమాజహితం కావాలని ఆయన అన్నారు. సాంకేతికంగా ప్రపంచం మారుతోందని ,రేపటి రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.ఎం నాయుడు అధ్యాపక, విద్యార్థుల బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకగా సాగాయి.

# సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ



**నరసన్నపేట, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మారుతి నగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి శత వర్ష జన్మదినోత్సవాలు సందర్భంగా స్వామి వారి జన్మదిన ఉత్సవాలు నిర్వహణ కార్యక్రమం సందర్భముగా పాతపట్నం మండలం ఆంపురం గ్రామములో (సత్యసాయి భజన మండలి) స్వామివారి ప్రసాదంగా ఇంటికి ఒక చీర, పసుపు, కుంకుమ, గాజులు చొప్పున 100 చీరలు, 10 దుప్పట్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి, మారుతి నగర్ స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులకు స్వామి అందించిన అవకాశాన్ని ఇచ్చారు. ఇటువంటి అద్భుతమైన సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన స్వామి వారికి, ఆంపురం సాం ఖ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సాయిరాం తెలుపుకుంటూఈ సేవా కార్యక్రమంలో పాతపట్నం జోనల్ కన్వీనర్, మారుతీ నగర్ సమితి కన్వీనర్ , శ్రీనివాసరావు, శ్రీమతి ఎం.అమ్మాయమ్మ పాల్గొనడం జరిగింది.

# కట్యాచార్యులపేట మాజీ సర్పంచ్ సింహాచలం మృతి

**శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఆముదాలవలస మండలం కట్యాచార్యులపేట మాజీ సర్పంచ్ ఎన్ని సింహాచలం (84) గురువారం మృతి చెందారు. ఈయన రెండు సార్లు పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయి ప్రజలకు సేవలు అందజేశారు. ఈ కుమారుడు రామచంద్రరావు ప్రస్తుతం కట్టియాచార్యుల కట్యాచార్యులపేట గ్రామ సర్పంచ్ గా వ్యవహరిస్తున్నారు. దశాబ్దాల కాలంగా పంచాయితీ పాలనలో పేరుగాంచిన సింహాచలం



పార్టీ నాయకులు, అధికారుల మన్ననలు పొందారు. ఈయన అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సింహాచలం మృతికి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు సంతాపాన్ని తెలియజేశారు.

# ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా పుస్తకాల పంపిణీ

**శ్రీకాకుళం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** గురువారం శ్రీకాకుళం నియోజకవర్గ నగర పరిధి స్థానిక సెవెన్ రోడ్ జంక్షన్ ఎన్టీఆర్ మున్సిపల్ హై స్కూల్ మైదానంలో ప్రభాస్ బర్త్డే సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి పుట్టినరోజు వేడుకల్లో కేకులు కట్ చేసి అనంతరం పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన శ్రీకాకుళం



నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ , ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాస్ నాయుడు ప్రభాస్ ఫ్యాన్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆసుపత్రి స్వీపర్ల సమ్మె

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్**



**చింతపల్లి, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** కొత్త కాంట్రాక్టర్ జీతా లు పెంపునకు అంగీకరించి నప్పటికీ, పాత కాంట్రాక్టర్ జీతాలు పీఫ్ బకాయిలు ఉండడంతో సమ్మె కొన సాగింపు జరుగుతుందని, సి ఐ టి యు., జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. గురువారం సమ్మె చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది వద్దకు వెళ్లి కొత్త కాంట్రాక్టర్ తో జరిగిన చర్చలను ఆయన వివరించారు, 2024 జీవో ప్రకారం జీతాలు పెంపుదలకు అంగీ కరించి నప్పటికీ, పాత కాంట్రాక్టర్ తో ఉన్న జీతాలు, పి ఎఫ్, పెండింగ్ ఉండ డంతో సమ్మె కొనసాగిస్తున్నారు, రేపు పాడేరు కేంద్రంగా పాత కాంట్రాక్ట్ తో చర్చలు ఉన్నా యని చర్చలు సానుకూలంగా జరిగి పెండింగ్ జీతాలు,పి. ఎఫ్. మీద ఒక అంగీకారానికి వస్తారని ఆశిస్తున్నా మన్నా రు, ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈశ్వరరావు, రామారావు, గిరిబాబు, రాములమ్మ, గున్నమ్మ గంగమ్మ, సింహాచలం,సిఐటియు మండల కన్వీనర్, మోరి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఇచ్చిన ప్రజలు సేవే నా లక్ష్యం

**- పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడ**

**కొత్తూరు, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** అత్యధిక మెజార్టీ తో గెలిపించిన ప్రజల శ్రేయస్సు లక్ష్యం గా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలపార్టీ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. అధ్యక్షులు గా ఆగతముడి మాధవరావు, ప్రధాన కార్యదర్శి గా అరుబోలు దశరద రావు లతో నియమించిన కమిటీ , పార్టీ పరిశీలకులు త్రినాధరావు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధికారం లోనికి వచ్చిన పదిహేను నెలల్లో వెయ్యి కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకువ్యయం చేయడం జరిగిందని అన్నారు. వంశధార కరకట్టలు నిర్మాణం కోసం నాలుగు వందల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, జనవరి నెలలో పనులు ప్రారంభించడం జరుగు తుందన్నారు. నియోజక వర్గం లో నలపై సంవత్సరాలు పాలన చేసిన వారు, ఐ ఎ యస్ కుటుంబీకులు ఉన్నా





నియోజక వర్గం సామాన్య వ్యక్తికీ ఆదరించారని అన్నారు. మండల పార్టీలో ఎంత అసంతృప్తి ఉన్న అందరిని సమన్వయం తో తీసుకొని వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. పార్టీ అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు ఆగతముడి మాధవరావు మాట్లాడుతూ అందర్నీ కలిపి తీసుకొని వెళ్తానని, అధిష్టానం నియమించిన మంచి కమిటీ నని, అధికారులను ఇక్కడ నుంచి పంపించే ఉద్దేశ్యం గల నాయకత్వం కాదని, గతం లో వైసీపీ హయాంలో తిరుగు బాటు చేసిన నాయకులే మళ్లీ తెలుగుదేశం లో తిరుగుబాటు చేస్తున్నారని పరోక్షంగా వ్యతిరేక వర్గీయుల నిద్దేశించి మాట్లాడం గమనార్హం.కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు బి త్రినాధరావు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ పొత్తర కొండ మోహనరావు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ , సీనియర్ దేశం నేత ఆగతముడి బైరాగి నాయుడు, అరుబోలు దశరద రావు, గెడ్డవలస కమలాకరరావు, చుక్కా రాంబాబు, పొగిరి అర్జునరావు,పెద్దిన కులాశేఖరాల్వార్, పడాల లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ప్రగతికి పత్రికలు దోహదపడాలి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** సమాజ ప్రగతికి పత్రికలు దోహదపడాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు అన్నారు. ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఏయూ్న తాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సదస్సులలో భాగంగా గురువారం ఎవల్యూషన్ ఆఫ్ జ ర్నలిజం 1950 టు 2020– ది ఎరా ఆఫ్ డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ టు మోడరన్ ఇండియా ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో పత్రికలు కీలక భూమిక పోషించాయన్నారు. ప్రజలను నిరంతరం చైతన్య వంతం చేయడం, స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంచడంలో ఇవి ఎంతో కీలకంగా నిలదాయన్నారు. ప్రతికా రంగానికి విశేష సేవలు అందించిన హరేకృష్ణ మహతాబ్ కృషిని వివరించారు. ఒడిసా పూర్వ ముఖ్య మంత్రిగా, ఒడిసా పూర్వపు సంస్థానాలను రాష్ట్రంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఒరియాలో ఆయన ప్రారంభించి నిర్వహించిన పత్రికలు సమాజంలో ఎంతో మార్పును తీసుకురావడానికి దోహదపడ్డాయన్నారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఇంచార్జి ఉపకులపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ భారత దేశంలో జర్నలిజం రంగంలో వచ్చిన మార్పులను వివరించారు. సమాచారం అందించడం ప్రధాన అంశంగా జర్నలిజం ఆరంభం అయిందని నేడు దీని స్థానంలో ఎంటర్టైన్ మెంట్ చేరిందన్నారు. ప త్రికా రంగం, టెలివిజన్ రంగం, నేటి డిజిటల్ రంగాలలో జరిగిన ప్రగతి, మార్పులను వివరించారు. ప త్రికల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా వచ్చిన పలు చట్టాలు, ఎమర్జెన్సీ సమయంలో పత్రికల ప రిస్థితులను తెలిపారు. వాస్తవాలు, నిజంకి మధ్య వ్యత్యాసం ఉంటుందన్నారు. గాంధీజీ నడిపిన పత్రికల్లో అనేక సందర్భాలలో స్వాతంత్ర్యం సాధించాలంటే సహనం అవసరమని చెప్పిన సందర్భాలను విద్యార్థులకు వివరించారు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం, ప్రెస్ కమీషన్ల ఏర్పాటు, దేశ అభివృద్ధికి దోహద పడిన ప్రతికలు, నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానులుగా పనిచేసిన సమయంలో పత్రికలపై వచ్చిన ఆంక్షలు, వాటిపై జరిగిన పోరాటాలు, ప్రెస్ కమీషన్ల ఏర్పాటు తదితర అంశాలు తెలియ జేశారు. 1984లో జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్, ఇందిరాగాంధీ మరణం, టోపాల్ గ్యాస్ దుర్ఘటనలు దేశంలో ఎంతో ప్రముఖంగా నిలదాయన్నారు. వార్తల్లో వాస్తవాలు తగ్గిపోతున్నాయన్నారు. నేడు వార్తల్లో ఏఐ ప్రభావం పెరిగిపోతోందని, ఖచ్చితమైన సమాచారం పొందడం ప్రధానమన్నారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహా రావు సభకు అధ్యక్షత వహించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా విభాగంలో తరచూ ఇటువంటి సమావేశాలు నిర్వహించడం, విభిన్న రంగాల నిపుణులను ఆహ్వానించడం శుభ పరిణామమన్నారు. చారిత్రక, వర్తమాన అంశాలపై లోతైన అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ది హిందూ దినపత్రిక పూర్వ పాత్రికేయులు సంతోష్ పట్నాయక్. పొలిటికల్ సైన్స్, జ ర్నలిజం విభాగాధిపతి ఆచార్య పిటిటి ప్రేమానందం తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ క ళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ ఆచార్య వి. శ్రీమన్నారాయణ, డాక్టర్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిధులను విభాగం తరపున సత్కరించారు.

## విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగంలో 'సోషల్ వర్క్, ఉద్యోగ అవకాశాలు' అనే అంశము పై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. గురువారం విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్యులు పి. తవిట తులసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సోషల్ వర్క్ చదివిన వారికీ స్వచ్ఛంద సంస్థలలో, ట్రస్ట్ లలో, ప్రభుత్వ సంక్షేమ విభాగాలలో, పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో వుంటాయని వివరించారు. సోషల్ వర్క్ విద్యార్థులు క్రమంగా చదువుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య ఆర్. స్వామిదాసు, డా. కోమలి సలోమి, డా. ముట్లూరి అబ్రహం, డా. జి. పుష్పలత, డా. ఆశ కిరణ్ రాజు పాల్గొన్నరు.

## శివరాత్రి నాటికి త్రిశూల్ ప్రాజెక్ట్ అందుబాటులోకి

### అధికారులకు సూచించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

కైలాసగిరి పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న త్రిశూల్ ప్రాజెక్ట్ వచ్చే జనవరి నెలాఖరుకు పూర్తి చేసి శివరాత్రి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఉదయం క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా కైలాసగిరిలో త్రిశూల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. విశాఖ పర్యాటక అభివృద్ధి లో భాగంగా కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. సుమారు 65 అడుగుల మేర రూ 3.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న త్రిశూల్ నగరం నలుమూలల నుంచి కనిపిస్తుందని, పర్యాటకులని విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో జాయింట్ కమిషనర్ శ్రీ కె రమేశ్ గారు, ప్రధాన ఇంజనీర్ శ్రీ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ శ్రీ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్ శ్రీ దుర్గా ప్రసాద్ గారు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే నెల 10న కార్తీక దీపోత్సవం



(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

వచ్చే నెల 10 సోమవారం సాయంత్రం 5గం.ల నుండి పవిత్ర కార్తీక మాసంలో శ్రీ మహాలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం, ఋషి కొండ లో ఉచితంగా పూజా ద్రవ్యాలు ఇచ్చి సుమారు 5000 మంది భక్తులతో వైభవంగా కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా ధర్మప్రచార మండలి మరియు స్థానిక శ్రీ వెంకట అన్నమాచార్య ట్రస్ట్ ,ఇతర ధార్మిక సంస్థలు సహకారం తో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను విశాఖపట్నం ఎంపీ శ్రీ మతకుమిల్లి భరత్ గారి చేతుల మీదుగా వారి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిపి ప్రోగ్రాం అసిస్టెంట్ సత్యనారాయణ, రమాదేవి, సునీత కొటారి, డాక్టర్ వందన, మానేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

## నగర వ్యర్థాలపై నిత్య పర్యవేక్షణకు డ్రోన్లు, కృత్రిమ మేధస్సు వినియోగం

- నియంత్రణ చర్యల దిశగా "షీ" టీమ్స్ తనిఖీలు
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

నగరవ్యాప్తంగా వ్యర్థాల పారవేయడాన్ని నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా నిత్య పర్యవేక్షణ జరుగుతోందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. డ్రోన్ల ద్వారా సేకరించిన దృశ్యాలను సిటి ఆపరేషన్ సెంటర్ లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తున్నామని, ఆ ఆధారంగా జీవీఎంసీ "షీ" టీమ్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటున్నాయని, జరిమానాలు విధించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేస్తున్నామని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి 4వ జోన్ పరిధిలోని పూర్ణా మార్కెట్ నుంచి కనకమహాలక్ష్మి ఆలయ జంక్షన్ వరకు డ్రోన్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో టౌన్ కొత్త రోడ్ నుండి కనకమహాలక్ష్మి ఆలయం వరకు ఉన్న ఫుట్‌పాత్‌ల వెంట అధికంగా వ్యర్థాలు పేరుకుపోయినట్లు గమనించామని, ఆ ప్రాంతంలోని దుకాణదారులలో చాలామంది డస్ట్‌బిన్‌లు వినియోగించకపోవడం గుర్తించామని ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లు, కాలువలలో వ్యర్థాలు వేయడాన్ని అరికట్టేందుకు జీవీఎంసీ ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. డ్రోన్లు, ఏఐ సాంకేతికత ద్వారా



వ్యర్థాలు వేస్తున్న వ్యక్తులు లేదా వ్యాపారులను గుర్తించి, షీ టీమ్స్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చర్యల్లో భారీ జరిమానాలు విధించడం, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడం, అవసరమైన అమలు చర్యలు చేపట్టడం ఉంటుందని కమిషనర్ తెలిపారు. నగర పరిశుభ్రతను కాపాడటంలో వ్యాపారులు, ప్రజల సహకారం అత్యంత అవసరమని కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారి.. పౌరులు తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఉపయోగించి, వ్యర్థాలను కేవలం నిర్ణీత సేకరణ వాహనాలకే అప్పగించాలని సూచించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## జీవీఎంసీ లో ప్రతి గురువారం ఉచిత హోమియో వైద్య శిబిరం

- జీవీఎంసీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.కె.రెడ్డి




**విశాఖపట్నం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం గురువారం ప్రారంభించడం జరిగిందని, ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె ఆర్ కె రెడ్డి, సభ్యులు అనిల్ కుమార్, ఎం.అప్పారావు తెలిపారు. ఇకపై ప్రతి గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మాస్టర్ ఈ . కె.హోమియో శిష్యరికంలో హోమియో అనుభవజ్ఞులైన జీవీఎంసీలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పర్యవేక్షకులు, జి.ఎల్.ఎన్. శాస్త్రి ఈ హోమియో వైద్యం శిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ ఉచిత హోమియో శిబిరం ప్రతి గురువారం ఉదయం 11 గంటల నుండి 1:00 వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తారని, ఈ ఉచిత హోమియో వైద్య శిబిరం ద్వారా అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు, సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. కావున ఉచిత హోమియో వైద్యానికి జీవీఎంసీ ఫెన్సర్లు ,జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల ఉద్యోగులుతోపాటు అన్ని జోన్ల విభాగాల్లోని అధికారులు,ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జీవీఎంసీ ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.

## ఘనంగా ముగిసిన డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు



ఆనందపురం, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆనందపురం లో మూడు రోజులుగా జరిగిన భీమునిపట్నం డివిజనల్ స్థాయి బాలురు, బాలికల క్రీడల పోటీలు గురువారం జరిగిన అథ్లెటిక్స్ పోటీలతో ముగిశాయి. పోటీలలో అండర్-17, అండర్-14 విభాగాలకు చెందిన విద్యార్థి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు 750 మంది, రెండవ రోజు 750 మంది, మూడవ రోజు 200 మంది మొత్తం 1,700 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు బహూకరించారు. డివిజనల్ స్థాయిలో విజేతలైన క్రీడాకారులకు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించనుంది. అయితే శుక్రవారం జరగవలసిన జిల్లా స్థాయి పోటీలు వాతావరణ పరిస్థితుల కారణంగా వాయిదా వేయబడ్డాయని నిర్వాహకులు తెలిపారు. క్రీడల నిర్వహణలో ఆనందపురం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి, డివిజన్ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఆనందపురం పాఠశాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు.

## లక్ష్మీపురం అయ్యప్ప సేవ పీఠంలో మహా నారాయణ సేవ



తగరపువలస, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం వారి ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న మహానారాయణ సేవ (నిత్య అన్న సమారాధన) కార్యక్రమంలో భాగంగా స్వామి వారి పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం స్వామి వారి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ భీమిలి నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఈమహానారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొని ప్రతీ ఏటా లక్ష్మీపురం అయ్యప్ప స్వామిసేవాపీఠం వారు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారని, ఎల్లప్పుడు భీమిలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికి ఉండాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నానని ఆమె చెప్పారు.

## రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు 2025 - 2026 కు ఎంపిక




విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు 2025 - 2026 కార్యక్రమం పాల్గొనేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు ఎంపిక అయ్యారు. గుజరాత్ రాష్ట్రం లో హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీ లో జరగనున్న ప్రి-రిపబ్లిక్ డే క్యాంప్ ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున వీరు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన వాలంటీర్లు కె. లక్ష్మణ్,పి.జస్వంత్, వి.శివ నాగ తేజ, ఎం.శరణ్య దీపిక,టి.అక్షిత,కె.భవ్యశ్రీ తదితరులను ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ తన కార్యాల యంలో అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ ఆచార్య హరనాద్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డి. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ తో డీన్ వాన్ లెవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఒప్పందం

విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ తో డీన్ వాన్ లెవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఒప్పందం జరిగింది. అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ వరల్డ్‌వైడ్ యొక్క డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. భావోద్వేగ మేధస్సు, అంతర్గత శాంతి భారతీయ జ్ఞాన వ్యవస్థల రంగాలలో విద్యా సహకారాన్ని పెంపొందించడమే అవగాహన ఒప్పందం యొక్క లక్ష్యం అని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. సూర్యప్రకాశరావు అన్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మాదాసు విశ్వచంద్ర నాథ్ అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ వరల్డ్‌వైడ్ బోర్డు సభ్యుడు డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, వైస్-ఛాన్సలర్ సమక్షంలో అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ అవగాహన ఒప్పందం యొక్క ప్రాథమిక లక్ష్యం విద్యార్థులలో భావోద్వేగ మేధస్సు, అంతర్గత శాంతి భారతీయ జ్ఞాన వ్యవస్థలపై లోతైన అవగాహనను ప్రోత్సహించడం. వర్క్‌షాప్‌లు, శిక్షణ సెషన్‌లు ఇంటరాక్టివ్ అవగాహన కార్యక్రమాల ద్వారా వ్యక్తుల విద్యా మరియు వ్యక్తిగత అభివృద్ధిని పెంపొందించడం ఈ సహకారం ఉద్దేశించబడిందని వైస్-ఛాన్సలర్ అన్నారు. డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ ఈ మెమోరాండం కింద, విద్యార్థులలో భావోద్వేగ మేధస్సు, అంతర్గత శాంతి భారతీయ జ్ఞాన వ్యవస్థలపై వర్క్‌షాప్‌ల శిక్షణ కార్యక్రమాలను కేంద్రం నిర్వహిస్తుందని, విద్యా మరియు వృత్తి జీవితంలో కీలకమైన వారి వ్యక్తిగత నైపుణ్యాలు, నిర్ణయం తీసుకునే సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించే లక్ష్యంతో ఈ మెమోరాండం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కార్యకర్తల రక్షణకే డిజిటల్ బుక్

- జరిగిన అన్యాయాన్ని నేరుగా నమోదు చేయండి
- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య




నరసన్నపేట, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం జమ్ము గ్రామం లో జమ్ము - తామరపల్లి క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గురువారం సాయంత్రం పాల్గొన్నారు. కార్యకర్తల రక్షణకే డిజిటల్ బుక్ ఏర్పాటు చేయడమైనదని, ప్రతి కార్యకర్తకు జరిగిన అన్యాయాన్ని నేరుగా డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని సూచించారు. కూటమి పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జగన్ కే సాధ్యమని, 2029లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కార్యకర్తల పాలన రాబోతుందని కార్యకర్తలు అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని కృష్ణ చైతన్య సూచించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటామని, రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చైతన్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, మండల అధ్యక్షులు లుకలాపు రవి,జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు వాన గోవింద , మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రాము, సర్పంచ్లు ముచ్చ గణేష్ , అల్లు ఆశిరినాయుడు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ అధికార్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి దేశం పార్టీ ఒక వర్గం గైర్హాజరు

- ఎమ్మెల్యే సాక్షిగా మరోసారి బయట పడిన వర్గ పోరు
- జిల్లా అధ్యక్షులు కలమట ను ఆహ్వానించని వైనం



కొత్తూరు, అక్టోబర్ 23, మేజర్‌న్యూస్: అత్త చనిపోయిన అరునెలలకు అల్లుడు పరామర్శకు వెళ్లాడట. అన్న సామెత గుర్తుకు వస్తోంది కొత్తూరు మండల పార్టీ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం. ఆరు నెలల క్రిందట ఎంపిక చేసిన మండల పార్టీ కమిటీ ప్రమాణ స్వీకారం ఎట్టకేలకు మండల పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, పార్టీ పరిశీలకులు త్రినాధరవు హాజరైన ప్రమాణ స్వీకారానికి మండల తెలుగుదేశం పార్టీలో ఒక వర్గం గైర్హాజరైంది. నాయకులతో పాటు నూతన పాలక వర్గంలో కొంతమంది సభ్యులు ప్రమాణ స్వీకారానికి హాజరు కాకపోవడం గమనార్హం. మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మెజార్టీ యంపి టి సి లు, కొంతమంది సర్పంచ్ లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేదు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ను కూడా ప్రమాణ స్వీకారానికి నూతన పాలక వర్గం ఆహ్వానించక పోవడం గమనార్హం. కలమట స్వంత మండలం కొత్తూరు అయినప్పటికీ ఆయన కు కార్యక్రమానికి పిలవక పోవడం పాలకవర్గం నియంతృత్వ ధోరిణి స్పష్టంగా కన్పిస్తోంది. మండల తహసీల్దార్ వ్యవహారం విషయం లో గైర్హాజరైన వర్గం వ్యతిరేకిస్తుండగా, ప్రమాణ స్వీకారం చేసిన వర్గం అనుకూలంగా వ్యవహ రిస్తుందని గైర్హాజరైన వర్గం తీవ్రంగా ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి తెలుగుదేశం పార్టీ రెండు వర్గాలు గా చీలిపోయింది. ఐతే రెండు వర్గాల మధ్య ఎమ్మెల్యే సయోధ్య కుదిర్చి ఒకే త్రాటిపై తీసుకొని వెళ్లడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వైస్ యంపిపి సనుచరులకు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఏది ఏమైనా పార్టీలో ఎన్ని తాగదాలు ఉన్న ప్రమాణ స్వీకారానికి జిల్లా పార్టీ అధ్యక్షుణ్ణి ఆహ్వానించాల్సి వుంది. ఇదే విధంగా కొనసాగితే పలు ఇబ్బందులు తలత్తే అవకాశం ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.